మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి-01 సంచిక -96 | గురువారం 06 మార్చి 2025 | ఎడిటర్: సందేపల్లి క్రాంతికుమార్ | పేజీలు : 8 వెల:3రూ /-

## సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న తెలంగాణ ఎమ్మెల్యే


2 లో

క్రాంతిన్యూస్:సైబర్ నేరగాళ్లు రెచ్చిపోయారు. ఏకంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను టార్గెట్ చేశారు. ఆయన సోసల్ మీడియా ఫ్లాట్‌ఫామ్స్ నుంచి ఫొటోలు సేకరించిన కేటుగాళ్లు.. వాటిని మార్ఫింగ్ చేసి న్యూడ్ కాల్స్ చేసినట్టు వీడియో తయారు చేశారు. ఆ వీడియోను వాట్సాప్ ద్వారా ఎమ్మెల్యే వీరేశంకు పంపి, డబ్బులు డిమాండ్ చేశారు. లేదంటే వీడియోను సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తామంటూ బ్లాక్‌మెయిల్ చేశారు. దాంతో ఆయన పోలీసులను ఆశ్రయించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థులపై కాంగ్రెస్ ఫోకస్..

### సీఎంతో మీనాక్షి నటరాజన్ భేటీ


2 లో

క్రాంతిన్యూస్ :ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టింది. బుధవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు. సీఎం నివాసంలో రేవంత్ రెడ్డి, మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమై ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చించారు. సుమారు గంటకు పైగా జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఎలాంటి విధి విధానాలు పాటించాలనేదానిపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అవకాశం కోసం భారీగా పోటీ ఉన్న నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు విషయంలో ఏ రకంగా వడపోత చేపడితే పార్టీకి ఇబ్బందులు లేకుండా ఉంటుంది అనే అంశంపై చర్చించినట్లు తెలుస్తోంది.

## ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు

### కళ్లు తెరవాలి.. లేదంటే చరిత్ర క్షమించదు : హరీశ్‌రావు


2 లో

క్రాంతిన్యూస్:కాళేశ్వరం తెలంగాణ వరప్రదాయిని అని.. కాళేశ్వరం కుంగింది అన్నవారికి, ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కండ్లు తెరవండి.. లేదంటే చరిత్ర మిమ్ములను క్షమించదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్టును హరీష్ రావు సందర్శించారు.

## కేసీఆర్ అనూహ్య నిర్ణయం

# గేమ్ షురూ..!


2 లో

క్రాంతిన్యూస్ :మొత్తం 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనుండగా కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలకు నాలుగు, బీఆర్ఎస్ కు ఒకటి దక్కే అవకాశం ఉంది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ 39 మంది ఎమ్మెల్యేలను గెలిసింది. తరువాతి పరిణామాల నేపథ్యంలో 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య 29 కి చేరింది. అందులో కంటోన్మెంట్ ఎమ్మెల్యే మరణంతో అక్కడ జరిగిన ఉప ఎన్నికల్లో ఆ స్థానాన్ని కూడా కాంగ్రెస్ కైవసం చేసుకుంది. తాజాగా అయిదు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ సీట్లకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయింది. ఈ క్రమంలో నాలుగు స్థానాలు దక్కించుకునే అవకాశం ఉన్న కాంగ్రెస్ రెండు స్థానాలను మిత్ర పక్షాలకు ఇవ్వాలనుకుంటోంది. కాంగ్రెస్ నుంచి ఒకటి సీపీఐకు ఖరారు అయింది. ఎంఐఎంకు మరో సీటు దక్కుతుందా లేదా అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఇదే సమయంలో కాంగ్రెస్ నుంచి మూడు స్థానాల పైన కసరత్తు చేస్తున్నారు. సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యతస్తూ అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. అయితే, బీఆర్ఎస్ కు ఒక స్థానం దక్కటం ఖాయంగా కనిపిస్తోంది.

## పని చేస్తుంది ఎవరు.. యాక్టింగ్ చేస్తుంది ఎవరనేది తెలుసు


2 లో

క్రాంతిన్యూస్ :గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలతో నూతన ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ సమావేశం ముగిసింది. ఇక, పని తీరు నివేదికలు ఇచ్చారు నేతలు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మీరు నివేదికలు ఇవ్వకపోయినా ఎవరి పని తీరు ఏంటని తెలుసు అన్నారు. పని చేస్తుంది ఎవరు.. యాక్టింగ్ చేస్తుంది ఎవరనేది కూడా తెలుసు అని ఘాటుగా స్పందించింది. పార్టీ కోసం సమయం ఇవ్వండి.. పార్టీ అంతర్గత విషయాలు బయట చర్చ చేయకండి.. అలాంటి వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించింది. నా పని తీరు నచ్చకపోయినా.. రాహుల్ గాంధీ.. సోనియా గాంధీకి ఫిర్యాదు చేయొచ్చు అని పేర్కొన్నారు.

## బీజేపీకి రేవంత్ పరోక్షంగా సహకరిస్తున్నారు..

### మల్లన్న సంచలన వ్యాఖ్యలు


2 లో

క్రాంతిన్యూస్ :తెలంగాణలో కులగణన తప్పు అని పత్రాలను తగలబెడితే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా? అంటూ ప్రశ్నించారు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. రాహుల్ గాంధీ తల ఎత్తుకునేలా కుల గణన జరగాలని రేవంత్ రెడ్డికి సూచించాను. అందుకే రేవంత్ నన్ను సస్పెండ్ చేయాలని చాలా రోజుల నుంచి అనుకుంటున్నాడు అని చెప్పుకొచ్చారు

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బుధవారం ఉదయం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ కావాలనే నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేయించారు. కరీంనగర్ వెళ్లే సమయంలో కూడా నన్ను సస్పెండ్ చేయాలని పీసీసీకి సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ నేతలకు గట్టి మద్దతు లభించింది.. భవిష్యత్‌లో మరింత బలం గా పోరాడుతాం. నన్ను సస్పెండ్ చేయడం ద్వారా బీసీలు ప్రశ్నించరనే భ్రమ నుంచి రేవంత్ రెడ్డి బయటకు రావాలి. కులగణన తప్పు అని పత్రాలను తగలబెడితే సస్పెండ్ చేస్తారా?. రాహుల్ గాంధీ తల ఎత్తుకునేలా కుల గణన జరగాలని రేవంత్ రెడ్డికి సూచించాను. సమగ్ర కుటుంబ సర్వేను కేసీఆర్ పకడ్బందీగా నిర్వహించారు. చివరి రోజు రేవంత్ రెడ్డి కులగణన చేయించుకున్నారు. అగ్ర వర్గాలను ఎక్కువ చూపించారు.. బీసీలను తక్కువ చూపించారు. నేను చెప్పింది తప్పు అయితే.. మళ్ళీ ఎందుకు సర్వే చేశారు.

## పవన్ కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ : జగన్ పంచ్


2 లో

క్రాంతిన్యూస్ : ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పై.. మాజీ సీఎం జగన్ పంచ్ వేశారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కావాలంటే జర్మనీ వెళ్లాలంటూ ఆయన చేసిన కామెంట్లను ప్రస్తావించారు జర్నలిస్టులు.

## కోడికత్తికి ఎక్కువ.. గొడ్డలికి తక్కువ జగన్‌కు మంత్రి నాదెండ్ల కౌంటర్


2 లో

క్రాంతిన్యూస్ : పవన్ కల్యాణ్‌పై జగన్ చేసిన వ్యాఖ్యలపై జనసైనికులు మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే జగన్ వ్యాఖ్యలకు జనసేన కీలక నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ కౌంటర్ ఇచ్చారు. జగన్ కోడికత్తికి ఎక్కువ.. గొడ్డలికి తక్కువ అని మేం కూడా అనొచ్చు అంటూ రివర్స్ కౌంటర్ ఇచ్చారు నాదెండ్ల.

## తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై స్పందించిన కాంగ్రెస్ నాయకులు


### తీన్మార్ మల్లన్నవి గాలి మాటలు: జానారెడ్డి


2 లో

క్రాంతిన్యూస్ : తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై జానారెడ్డి స్పందించారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని చెప్పారు. మల్లన్న గాలి మాటలు మాట్లాడితే కుదరదని హెచ్చరించారు. తప్పు చేసిన వాడిని క్షమించే గుణం తనదని అన్నారు. తనను ఎవరూ తిట్టిన తాను పట్టించుకోనని చెప్పారు. తీన్మార్ మల్లన్న సమావేశంతో తనకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. ప్రత్యేక్ష రాజకీయాలకు తాను దూరం. సలహాలు అడిగితే ఇస్తానని తెలిపారు. పరిపాలన చేసే వారు సైతం ఆడిగితేనే సలహాలు, సూచనలు ఇస్తానని అన్నారు. తమ నాయకులు తనను విమర్శిస్తే ఖండిస్తాలేరన్నారు. అలాగని సమర్థించడం లేదని చెప్పారు. ఎందుకో వారినే అడిగి తెలుసుకోవాలని జానారెడ్డి అన్నారు

## నేటిమాట

“మీరు చేయగలిగింది తక్కువగా భావిస్తే, మీరు ఎక్కువగా చేయగలుగుతారు.”



-అల్బర్ట్ ఐన్‌స్టీన్

# భూములు అమ్మితే కానీ

## ప్రభుత్వాన్ని నడపలేని స్థితి రేవంత్ సర్కార్‌ది : కేటీఆర్

భూములు అమ్మితే కానీ ప్రభుత్వాన్ని నడపలేని స్థితికి తెలంగాణను సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రూ. 30 వేల కోట్ల నిధుల సమీకరణ కోసం తాజాగా హైదరాబాద్‌లోని విలువైన భూములను అడ్డికిపావుశేరు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బ్యాంకులో తనఖా పెట్టిన భూములనే వేలం వేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనం అన్నారు.

రంగారెడ్డి జిల్లా శేరిలింగపల్లి మండలం కంచ గచ్చిబౌలి పరిధిలో ఉన్న ఈ 400 ఎకరాల భూములను అమ్మడం లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్, ఊసరవెల్లి కంటే వేగంగా మాట మార్చారని కేటీఆర్ మండిపడ్డారు. అసెంబ్లీని మోసం చేసిన రేవంత్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా, మూసీ కూల్చివేతల వంటి తలాతోకలేని విధానాలతో రాష్ట్ర ఆదాయం తగ్గి ప్రభుత్వ భూములను అమ్ముకుంటే కాని ఆదాయం సమకూర్చుకోలేని స్థాయికి రేవంత్ సర్కార్ దిగజారిందన్నారు.

2 లో



## కాంగ్రెస్ పార్టీలో రెడ్లపై ఎలాంటి చర్యలు తీసుకోరు..

### మధుయాష్కీ గౌడ్ సంచలన వ్యాఖ్యలు


2 లో

క్రాంతిన్యూస్ :

కాంగ్రెస్ పార్టీపై సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో రెడ్లు, అగ్రకులాల వాళ్లు ఎలాంటి క్రమశిక్షణ ఉల్లంఘన పనులు చేసినా చర్యలు తీసుకోరు అని మధుయాష్కీ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డే క్రమశిక్షణ తప్పాడని ఆయన పేర్కొన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై బహిరంగంగా ఆరోపణలు చేశాడు.. మరి క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా? అని ప్రశ్నించారు. కులగణన మీద బీసీ నాయకులతో రేవంత్ రెడ్డి మీటింగ్ పెడితే దానికి జానారెడ్డిని, కేశవరావును పిలిచారు కానీ బీసీ నాయకుడినైనా నన్ను పిలవలేదు అని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



## సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న తెలంగాణ ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి

వివరాల్లోకి వెళ్తే.. నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంను సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. దీంతో ఆయన కాల్ లిఫ్ట్ చేయడంతో.. అవతలి వ్యక్తి నగ్నంగా కాల్ మాట్లాడారు. ఇంతలో కేటుగాళ్లు స్క్రీన్ రికార్డు చేసి మళ్లీ ఆయనకే పంపారు.. వీడియో విషయంపై బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారు. ఆయన స్పందించక పోవడంతో ఆ వీడియోను సదరు కాంగ్రెస్ నేతలకు పంపారు.

ఈ నేపథ్యంలో సదరు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు వీరేశంకు ఫోన్ చేయడంతో ఖంగుతిన్నారు. దీంతో నేరగాళ్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

ఇదిలా ఉంటే.. సైబర్ క్రైమ్.. ఈ పేరు వింటేనే వణుకుపుడుతోంది. పెరుగిపోతున్న సాంకేతికతను మోసగాళ్లు ఆసరాగా తీసుకుని అందిన కాడకి డబ్బులు దండుకుంటున్నారు. సులభంగా మనీ సంపాదించడంపై ఫోకస్ చేయడమే దీనికి ప్రధాన కారణం అని తెలుస్తుంది. గతంలో చోరీలు అంటే ఇంటి కిటికీలు, తలుపులు పగలగొట్టి బీరువాలో ఉన్న డబ్బును దొంగిలించేవారు. కానీ ఇప్పుడు కంప్యూటర్ల ముందు కూర్చొని కూడా కన్నాల వేయవచ్చని నిరూపిస్తున్నారు. అయితే కన్నం మీ ఇంటికి కాదు.. మీకు, మీ బ్యాంకు ఖాతాకు. గతంలో ఈ మోసాలా భారినపడిన వారిలో యువకులు, మహిళలు ఉంటే.. ఇప్పుడు రాజకీయ నాయకులు, వృద్ధులు కూడా ఈ కోవకే వచ్చేశారు. అసలు సైబర్ మోసం లేని రోజు లేదు అన్నట్లు కాలం మారిపోయింది. మరి ఇందుకు గల కారణాలు ఏంటి..? మోసపోకుండా ఉండాలంటే ప్రజలు ఏవిధంగా అవగాహన చెందాలి. కాస్త కంప్యూటర్ పరిజ్ఞానం ఉండటమే అర్హత. నాలుగు ముక్కలు మాట్లాడి బురిడీ కొట్టించగలిగితే అదే ఆయుధం. ఇదీ సైబర్ నేరస్థులు అనుసరిస్తున్న పంథా.. మొన్నటి వరకు వివధ దేశాలు నగరాలకే పరిమితమైన కేటుగాళ్లు ఇప్పుడు చిన్న చిన్న పట్టణాలు, పల్లెలు, తండాలకు కూడా విస్తరించారు. ఏమరుపాటుగా ఉన్నారో సర్వ నాశనమే. ఏదైనా గుర్తు తెలియని నెంబర్‌తో మెసేజ్ కానీ, ఫోన్ కానీ వస్తే లిఫ్ట్ చేయకండి.. చేశారో.. డేంజర్‌లో పడ్డట్టే.. మీ మొబైల్‌లో డేటా మొత్తం వాళ్ల చేతికి వెళ్లిపోతుంది. ఇక న్యూడ్ వీడియోలు, మెసేజ్‌లతో డబ్బులు కోసం బెదిరించే ఛాన్స్ ఉంది. ఇలాంటివి ఏమైనా వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

## కాంగ్రెస్ పార్టీలో రెడ్లపై ఎలాంటి చర్యలు తీసుకోరు..
### మధుయాష్కీ గౌడ్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఇటీవలే సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే పార్టీ నుంచి ఎమ్మెల్సీ మల్లన్నను సస్పెండ్ చేసినట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. పలు సభల్లో రెడ్లను తీన్మార్ మల్లన్న బహిరంగంగా విమర్శించిన నేపథ్యంలోనే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు రాజకీయ నిపుణులు పేర్కొన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకే సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ సంఘం తెలిపింది.

## పని చేస్తుంది ఎవరు.. యాక్టింగ్ చేస్తుంది ఎవరనేది తెలుసు

మొదటి పేజీ తరువాయి

అయితే, తెలంగాణలో పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ.. ఇటీవల కాంగ్రెస్ లో గ్రూప్ రాజకీయాలు, బహిరంగ విమర్శలతో హస్తం పార్టీ పరువు తీసేలా కొందరు నేతలు హద్దులు దాటుతున్నారు. ఇక, ఎంపీలు, మంత్రులు ఇలా ఎవరైనా సరే పార్టీ లైన్ దాటితే నిర్దాక్ష్యణ్యంగా గెంటేస్తామని హైకమాండ్ నుంచి హెచ్చరిలు వచ్చినట్లు తెలుస్తుంది. అందులో భాగంగానే నటరాజన్ బాధ్యతలు తీసుకున్న వెంటనే తీన్మార్ మల్లన్నపై సస్పెషన్ వేటు పడగా.. తాజాగా మెదక్ పార్లమెంట్ సమావేశంలో శ్రేణులకు వార్నింగ్ ఇచ్చారు మీనాక్షి నటరాజన్. గొడవలు గాంధీ భవన్ గేటు దాటకూడదన్నారు. సోషల్ మీడియాలో ఇష్టమొచ్చినట్లు పోస్టులు పెడితే.. మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే ఎవరైనా సరే ఇంటికి సాగనంపుతానంటూ వెల్లడించారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు పేరు ఖరారు



ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన నాయకుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు కొణిదెల నాగబాబు పేరును ఖరారు చేసింది. బుధవారం జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నాగబాబు పేరును కూటమి అభ్యర్థిగా ప్రకటించారు. గత కొన్ని నెలలుగా నాగబాబుకు పదవులపై అనేక ఊహగానాలు వస్తుండడంతో వాటికి తెరదించుతూ జనసేన నాగబాబును ఎన్నికల్లో ఎమ్మెల్సీగా పేరును ప్రతిపాదించింది. నామినేషన్ వేయాలని పవన్ సూచించారు.

తెలుగు రాష్ట్రాల్లో ఖాళీ అవుతున్న ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగా నిన్నటి నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. నాగబాబును రాజ్యసభ్యకు పంపుతారని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిగా నిలబెట్టి రాష్ట్ర మంత్రివర్గంలో చేర్చుకుంటారని సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. ఇటీవల జరిగిన పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. ఏపీలో గత ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి పోటీ చేయడంతో ఈ మూడు పార్టీలకు కలిపి 175లో 164 సీట్లు వచ్చాయి. దీంతో నాగబాబు ఎన్నిక లాంఛనంగానే జరుగనుంది.

## ఆర్జీవీకి సీఐడీ అధికారులు నోటీసులు.. హైకోర్టును ఆశ్రయించిన వర్మ




దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు గుంటూరు సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. 2019 లో తెరకెక్కించిన కమ్మ రాజ్యంలో కడప రెడ్లు సినిమాపై నమోదైన కేసులకు సంబంధించి వర్మకు ఆంధ్రప్రదేశ్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సిఐడి) మరోసారి నోటీసులు జారీ చేసింది.

విద్వేషాలు రెచ్చగొట్టేలా సినిమా ఉందంటూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ గతంలోనే అనకాపల్లి, మంగళగిరి, ఒంగోలులో కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఆర్జీవీని విచారణకు రావాలని తాజాగా సీఐడీ అధికారులు నోటీసులు పంపారు. దాంతో సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ ఆర్జీవీ హైకోర్టును ఆశ్రయించారు.

ఇప్పటికే వ్యూహం సినిమాకు సంబంధించి ఒంగోలులో విచారణను హాజరయ్యాడు ఆర్జీవీ. ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కించపరిచేలా సినిమా తీసాడని.. రామ్ గోపాల్ వర్మపై కేసు నమోదు అవ్వడంతో విచారణను ఎదుర్కొన్నాడు. ఇక ఇప్పుడు ఈ తాజా కేసుతో ఎలాంటి పరిణామాలు ఎదుర్కొంటాడో అనే ఆసక్తి నెలకొంది.

## బీజేపీకి రేవంత్ పరోక్షంగా సహకరిస్తున్నారు.. మల్లన్న సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో కులగణన తప్పు అని పత్రాలను తగలబెడితే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా? అంటూ ప్రశ్నించారు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. రాహుల్ గాంధీ తల ఎత్తుకునేలా కుల గణన జరగాలని రేవంత్ రెడ్డికి సూచించాను. అందుకే రేవంత్ నన్ను సస్పెండ్ చేయాలని చాలా రోజుల నుంచి అనుకుంటున్నాడు అని చెప్పుకొచ్చారు

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బుధవారం ఉదయం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ కావాలనే నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేయించారు. కరీంనగర్ వెళ్లే సమయంలో కూడా నన్ను సస్పెండ్ చేయాలని పీసీసీకి సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ నేతలకు గట్టి మద్దతు లభించింది.. భవిష్యత్‌లో మరింత బలం గా పోరాడుతాం. నన్ను సస్పెండ్ చేయడం ద్వారా బీసీలు ప్రశ్నించరనే భ్రమ నుంచి రేవంత్ రెడ్డి బయటకు రావాలి.

కులగణన తప్పు అని పత్రాలను తగలబెడితే సస్పెండ్ చేస్తారా?. రాహుల్ గాంధీ తల ఎత్తుకునేలా కుల గణన జరగాలని రేవంత్ రెడ్డికి సూచించాను. సమగ్ర కుటుంబ సర్వేను కేసీఆర్ పకడ్బందీగా నిర్వహించారు. చివరి రోజు రేవంత్ రెడ్డి కులగణన చేయించుకున్నారు. అగ్ర వర్గాలను ఎక్కువ చూపించారు.. బీసీలను తక్కువ చూపించారు. నేను చెప్పింది తప్పు అయితే.. మళ్ళీ ఎందుకు సర్వే చేశారు. %జుబొ% రిజర్వేషన్ల రక్షణ కోసమే బీసీ జనాభా తగ్గించారు. 90 ఏళ్ళ తర్వాత సర్వే చేసినా.. ఒక్కరు కూడా చప్పట్లు కొట్టలేదు. కులగణన తప్పు అని నేను నిరుపిస్తా. తప్పు జరిగితే సరిదిద్దుకోండి.

కులగణన చేస్తారనే హామీ ఇచ్చారనే ఒకే ఒక కారణంతో కాంగ్రెస్ పార్టీలో చేరాను. రేవంత్ రెడ్డిపై నమ్మకంతో కాదు.. రాహుల్ గాంధీపై నమ్మకంతో కాంగ్రెస్‌లో చేరాను. సీఎం పేరును మంత్రులు కూడా ఉచ్చరించడం లేదు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఒక న్యాయం.. రాజగోపాల్ రెడ్డికి ఒక న్యాయమా?. అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకేనా?.. బలహీన వర్గాలకు లేదా?. కేసీఆర్‌పై పోరాటం చేసింది నేనే. నేను పోరాటం చేస్తుంటే.. కాంగ్రెస్ నేతలంతా ఎక్కడ ఉన్నారు?. కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో నా పాత్ర ఉంది. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సమర్ధవంతంగా పనిచేసి ఉంటే ఇంకో 8 సీట్లు వచ్చేవి.

బీజేపీకి పరోక్షంగా రేవంత్ రెడ్డి సహకరిస్తున్నారు. సంవత్సరంలోనే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఎందుకు?. ఆత్మపరిశీలన చేసుకోవాలి. వంశీ చందర్‌రెడ్డిని ఓడగొట్టింది మీరే. పార్టీ నేతలు తన మాట వినడం లేదని రేవంత్ రెడ్డి అలిగి పోతున్నారట. ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్‌ను ఓడిస్తున్నాడు. 2028లో తెలంగాణకు బీసీనే ముఖ్యమంత్రి అవుతాడు. పిల్లి గాండ్రింపులకు భయపడేది లేదు' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఇదే సమయంలో అన్ని బీసీ సంఘాలకు ఒకే ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేస్తాం. అందరినీ ఏకం చేస్తాం. వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీలను నిలబెడుతాం. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసే ఆలోచన లేదు. మండలిలో మాట్లాడేది చాలా ఉంది. ప్రధాని మోదీ నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. అదే విధంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించాలి అని తెలిపారు.

## భూములు అమ్మితే కానీ ప్రభుత్వాన్ని నడపలేని స్థితి రేవంత్ సర్కార్‌ది : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం..

తమ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతులు, పేదలను ఆదుకున్నామని కేటీఆర్ చెప్పారు. 70 లక్షల రైతులకు రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు, రూ.28 వేల కోట్ల రుణమాఫీ, రూ.6 వేల కోట్లతో రైతు బీమా, లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని తమ ప్రభుత్వం అందించిందన్నారు. అలాగే, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి, సీతారామ సాగర్ వంటి సాగునీటి ప్రాజెక్టులు, 45 వేల చెరువుల పునరుద్ధరణ, 45 లక్షల మందికి ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్ కాలేజీలను ప్రారంభించామన్నారు కేటీఆర్.

కేవలం 15 నెలల పాలనలోనే లక్షా 65 వేల కోట్ల పైచిలుకు అప్పు..

బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేస్తోందని గతంలో అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి అయిన మరుక్షణం నుంచి అప్పు చేయడాన్నే పరమావధిగా పెట్టుకున్నారని కేటీఆర్ విమర్శించారు. కేవలం 15 నెలల పాలనలోనే లక్షా 65 వేల కోట్ల పైచిలుకు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పైసలతో తెలంగాణ ప్రజలకు చేసిన ఒక్క మంచి పనినైనా చూపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ఎగ్గొట్టి, విద్యుత్ కోతలు విధించి, గురుకులాలను నిర్వీర్యం చేసి, కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టులను పడావు వెట్టి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవగాహన రాహిత్యంతో శ్రీశైలం సొరంగాన్ని కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం రేవంత్‌ది అని మండిపడ్డారు.

లక్షల కోట్ల అప్పు చేసినా కూడా తట్టెడు మట్టి తీసింది లేదు..

లక్షల కోట్ల అప్పు చేసినా కూడా తట్టెడు మట్టి తీసింది లేదు. ఒక్క పథకం అమలు చేసింది లేదన్నారు. గల్లీలో గాలిమాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, ఢిల్లీకి మాత్రం ధనం మూటలు మోయడాన్నే జీవిత లక్ష్యంగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పాలనలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిన తెలంగాణ ప్రగతిని కేవలం 15 నెలల కాలంలోనే తిరోగమనం బాట పట్టించిన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ అని కేటీఆర్ మండిపడ్డారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు వేసి.. నేడు అందినకాడికి అప్పులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దగాకోరు నైజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు

### తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై స్పందించిన కాంగ్రెస్ నాయకులు

మొదటి పేజీ తరువాయి

మల్లన్న మాట్లాడే ముందు ఆలోచించుకో.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. మాట మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని హితవు పలికారు.

తీన్మార్ మల్లన్న వెనుక బీసీలు ఎవరూ లేరని.. కొందరు బీజేపీ , బీఆర్ఎస్ గొంతుకులే ఆయనతో మాట్లాడిస్తున్నారని కామెంట్ చేశారు. దేశం మొట్టమొదటిసారిగా ఏ ప్రభుత్వం చేయని కులగణను చేపట్టామని.. ఈ విషయంలో తమను అభినందిచాల్సింది పోయి విమర్శలు చేయడం సమంజసం కాదని అన్నారు. కార్యకర్తల శ్రమతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనిని తాను చేసి చూపించామని అన్నారు. ఇప్పటికైనా కులగణనపై అభ్యంతరాలు ఉంటే.. మండలిలో మాట్లాడొచ్చని.. కులగణనకు 50 రోజల సమమం ఇచ్చామని తెలిపారు. అదేవిధంగా రాహుల్ గాంధీతో పోల్చుకునే స్థాయి మల్లన్నకు లేదని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు: వంశీ చంద్ రెడ్డి

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు. తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమే అని చెప్పారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తెలిపారు. తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉండటంతో ఆమెను బయటకు తీసుకు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం సమష్టిగా కృషి చేశారని వంశీ చంద్ రెడ్డి పేర్కొన్నారు.

తీన్మార్ మల్లన్న అంశం నాకు సంబంధం లేదు: హనుమంతురావు

తీన్మార్ మల్లన్న అంశం తనకు సంబంధం లేదని మాజీ ఎంపీ వీ. హనుమంతురావు అన్నారు. పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మీనాక్షి నటరాజన్ తనను ఏమి అడగలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని హనుమంతురావు అన్నారు.

## ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు కళ్లు తెరవాలి.. లేదంటే చరిత్ర క్షమించదు : హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతూ.. రంగనాయక సాగర్‌లోకి కాళేశ్వరం పంప్ హౌస్‌ల ద్వారా నీటిని విడుదల చేసినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు. సిద్దిపేట నియోజకవర్గంలో 50 వేల ఎకరాల్లో పంట సాగు అవుతుంది. పంట చేతికొచ్చే సమయానికి నీళ్లు లేకపోతే రైతులు ఇబ్బంది పడతారని విజ్ఞప్తి చేయగా, అనంతసాగర్ నుండి 1 టిఎంసి నీళ్లను రంగనాయక సాగర్‌కు పంపినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు. నా కోరిక మేరకు ఒక్క టిఎంసి నీటిని ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేశారని హరీశ్‌రావు తెలిపారు.

గోరంతను కొండంత చేసి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం.. : గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచిపెట్టాలని చూస్తుంది.. ప్రజలకు నష్టం చేయకూడదు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట, భూపాలపల్లి ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయి. ఎస్సారెస్పీ నీరు తగ్గినప్పటికీ, కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశాం. కాళేశ్వరంలో 15 రిజర్వాయర్లు బాగున్నాయి, 23 కిలోమీటర్ల టన్నెల్స్ బాగున్నాయి, 19 సబ్ స్టేషన్లు బాగున్నాయి, 21 హౌసులు బాగున్నాయి, ప్రెజర్ మైన్లు బాగున్నాయి. మేడిగడ్డలో ఏడు బ్లాకులు ఉంటే, అందులో ఒక్క బ్లాక్‌లో ఒక్క పిల్లర్ మాత్రమే కుంగిపోయింది. కానీ గోరంతను కొండంత చేసి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారు. అధికారంలోకి వచ్చారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

పెండింగులో ఉన్న పంట కాలువల పనులు పూర్తి చేయాలి..:కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అయింది. ఈ 15 నెలల్లో మేడిగడ్డ పిల్లర్లను బాగు చేసే తీరిక ప్రభుత్వానికి లేదు. నేడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. ఆ నీళ్లను లిఫ్ట్ చేసి లక్షల ఎకరాల పంటను కాపాడే అవకాశం ఉంది. కేసీఆర్ మీద కోపంతోనే, బీఆర్ఎస్ మీద కోపంతోనే, తెలంగాణ రైతులకు అన్యాయం చేయకూడదని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ ప్రాంతంలో 500–1000 ఫీట్ల బోర్లు వేసినా నీళ్లు వచ్చే పరిస్థితి ఉండేది కాదు. ఈరోజు రంగనాయక సాగర్ కింద, అనంతసాగర్ కింద, మల్లన్న సాగర్ కింద పండే పంట కాళేశ్వరం పంట కాదా? కళ్లు ఉండి కల్లు లేని కబోధుల్లా.. చెవులు ఉండి చెవిటివాళ్లలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు. పెండింగులో ఉన్న పంట కాలువల పనులు పూర్తి చేయాలి. రైతులతో పాటు మత్స్య సంపద కూడా పెరిగి, మత్స్యకారులకు ఆదాయం వస్తుంది. అన్ని వర్గాలకు మంచిచేసే ఇలాంటి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయకూడదు అని హరీశ్‌రావు సూచించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థులపై కాంగ్రెస్ ఫోకస్..

మొదటి పేజీ తరువాయి

### సీఎంతో మీనాక్షి నటరాజన్ భేటీ

సుమారు గంటకు పైగా జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఎలాంటి విధి విధానాలు పాటించాలనేదానిపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అవకాశం కోసం భారీగా పోటీ ఉన్న నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు విషయంలో ఏ రకంగా వడపోత చేపడితే పార్టీకి ఇబ్బందులు లేకుండా ఉంటుంది అనే అంశంపై చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే నిన్న మెదక్, మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గ నేతలతో మీనాక్షి నటరాజన్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు సంబంధించిన ఫీడ్ బ్యాక్ పై సీఎంతో మీనాక్షి చర్చించినట్లు తెలుస్తోంది. కాగా కాంగ్రెస్ పార్టీకి లాయల్ గా ఉండేవారికే ఎమెల్సీగా అవకాశం ఇవ్వాలని పార్టీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పీసీసీ పెద్ద ఎత్తున దరఖాస్తులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. కాగా రేపు కేబినెట్ భేటీ జరగనున్నది. అనంతరం కేబినెట్ నిర్ణయాలు, ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో అధిష్టానంతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లుండి మరోసారి ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తోది.

## కేసీఆర్ అనూహ్య నిర్ణయం గేమ్ షురూ..!!

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొత్త వ్యూహం అమలు చేసేందుకు పావులు కదుపుతున్నారు. అందులో భాగంగా బీఆర్ఎస్ ఇద్దరు అభ్యర్థులను బరిలో నిలిపే అవకాశం పైన చర్చ చేస్తున్నట్లు సమాచారం. అసెంబ్లీలో బీఆర్ఎస్ కు 39 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఉంది. తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కు దగ్గరయ్యారు. వీరి పైన అనర్హత వేటు వేయాల ని కోరుతూ బీఆర్ఎస్ కోర్టుకు వెళ్లింది. సుప్రీంకోర్టు తాజాగా ఈ కేసులో నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22 లోగా నోటీసుల పైన సమాధానం ఇవ్వాలని సూచించింది. ఇదే సమయంలో కేసీఆర్ కొత్త స్కెచ్ సిద్ధం చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన ఒత్తిడి పెంచే విధంగా రెండు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేసేందుకు సిద్ధం అవుతున్నట్లు గులాబీ పార్టీ నేతల సమాచారం .సుప్రీంలో వీరి కేసు కీలక దశకు చేరిన సమయంలో కేసీఆర్ నిర్ణయం ఆసక్తి కరంగా మారుతోంది. కేసీఆర్ ఒక్క సీటుకే పోటీ చేయాలని నిర్ణయిస్తే.. ఇప్పటికే పార్టీ అభ్యర్థి పైన నిర్ణయానికి వచ్చినట్లు స్పష్టం అవుతోంది. ప్రధానంగా దాసోజు శ్రావణ్ కు ఎమ్మెల్సీ ఖాయంగా కనిపిస్తోంది. కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో గవర్నర్ కోటాలో శ్రావణ్ కు ఎమ్మెల్సీ సీటు పైన నిర్ణయం తీసుకున్నారు. ఆ తరువాత న్యాయ పరమైన అంశాలతో అవకాశం దక్కలేదు. ఇప్పుడు బీసీకే సీటు ఇవ్వాలని గులాబీ బాస్ నిర్ణయించారు. దీంతో.. శ్రావణ్ తో పాటుగా జోగు రామన్న, బిక్షమయ్య గౌడ్ సైతం సీటు ఆశిస్తున్నారు. ప్రస్తుతం పదవీ కాలం ముగియనున్న సత్యవతి రాథోడ్ పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.

ఎస్సీ వర్గం నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్, రసమయి బాల కిషన్ పేర్లు చర్చకు వచ్చాయి. అయితే ఒక సీటుకే పోటీ చేస్తే ఆ ఒక్కటి ఎలాగు గెలుస్తుంది. కానీ పార్టీ మారిన10 మంది ఎమ్మెల్యేలకు విప్ జారీ చేసి ఇద్దరు అభ్యర్థులను పోటీకి నిలిపితే తప్పకుండా వారు బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాల్సిందే. అలా కాదని విప్‌ను ధిక్కరిస్తే ఎమ్మెల్యే పదవికే ఎసరు వచ్చే అవకాశం ఉండటంతో వారు ఏం చేస్తారనేది చర్చనీయంశంగా మారింది. కేసీఆర్ వ్యూహం ఫలించి రెండు ఎమ్మెల్సీ స్థానాలు దక్కితే కాంగ్రెస్‌కు మైనస్ అయ్యే అవకాశాలున్నాయి. దీన్ని రేవంత్ ఎలా ఎదుర్కొంటాడో వేచి చూడాల్సిందే.

## పవన్ కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ : జగన్ పంచ్

మొదటి పేజీ తరువాయి

దీనిపై స్పందించిన మాజీ సీఎం జగన్.. పవన్ కల్యాణ్ కార్పొరేటర్ కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ.. జీవితకాలంలో ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యాడు అంటూ కామెంట్స్ చేశారు.

ఏపీ అసెంబ్లీలో కూటమిలోని మూడు పార్టీలు ఒక వైపు ఉన్నాయని.. ప్రతిపక్షంగా ఉన్నది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీలో 70 సీట్లు ఉంటే.. మూడు సీట్లు గెలిచిన బీజేపీకి ప్రతిపక్ష హోదా ఇచ్చారన్న విషయాన్ని గుర్తు చేశారు. సీట్లు తక్కువ వచ్చినా.. 40 శాతం ఓట్లు వచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ స్పీకర్ కు లేఖ రాసిన విషయం నిజమే అని.. ప్రతిపక్ష హోదా కోసం పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు మాజీ సీఎం జగన్

## కోడికత్తికి ఎక్కువ.. గొడ్డలికి తక్కువ
### జగన్‌కు మంత్రి నాదెండ్ల కౌంటర్

పవన్ కల్యాణ్‌పై జగన్ చేసిన వ్యాఖ్యలపై జనసైనికులు మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే జగన్ వ్యాఖ్యలకు జనసేన కీలక నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ కౌంటర్ ఇచ్చారు. జగన్ కోడికత్తికి ఎక్కువ.. గొడ్డలికి తక్కువ అని మేం కూడా అనొచ్చు అంటూ రివర్స్ కౌంటర్ ఇచ్చారు నాదెండ్ల. అలాగే జగన్ చిన్నాన్న వైఎస్ వివేకానంద రెడ్డి హత్య ఎలా జరిగిందో కూడా అందరికి తెలుసన్నారు. డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న వ్యక్తిని అలా కించపరుస్తూ మాట్లాడటం కరెక్ట్ కాదని జగన్?కు చురుకలంటించారు నాదెండ్ల. మొత్తానికి పవన్?పై జగన్ చేసిన కామెంట్స్ ఏపీలో హాట్ టాపిక్?గా మారాయి. వైసీపీ, జనసేన కార్యకర్తల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది.

## మోత్కూరులో 50 ఏళ్ల వ్యక్తి ఉరేసుకుని మృతి



మోత్కూర్ 05మార్చ్ ( క్రాంతి న్యూస్): మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందర కాలనీ సమీపంలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న బీసు లింగస్వామి (50) (అంగడి బజార్.) చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి ఇద్దరు కొడుకులు కూతురు ఉన్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, స్థానికుల సహాయంతో మృతదేహాన్ని కిందికి దించారు. ప్రాథమిక విచారణలో అతడు గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. పంచదామని నిర్వహించి మృతతహాన్ని పోస్టుమార్టం ఆసుపత్రికి రామిరెడ్డి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, మరింత విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయాలీ

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాకుబ్ రెడ్డి



మోత్కూర్ 05మార్చ్ (క్రాంతి న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రం ప్రాంతంకోసం పదవులనుత్యాగంచేసిన కేసీఆర్ హరీష్ రావులు ఎక్కడ. పదవులకోసం పార్టీమారి. గెలిచినతరువాత పదవులనే అమ్ముకునేమీరెక్కడ సామేల్,మాట్లాడేముందు గతాన్ని తలచుకొనిమాట్లాడితే మంచిది. ఎమ్మెల్యే స్థానంలో ఉండి స్థాయిదగ్గట్లు మాట్లాడటంనేర్చుకోండి. బిఆర్ఎస్, కెసిఅర్ లేకపోతే సామెల్ అనేవారుఎవరు. నిన్నుగెలిపించిన నాయకులే నిన్ను ఛీ కొడుతుంటే.. తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రజలందరూ నీపైన తిరుగుబాటు చేస్తుంటే మతిభ్రమించి మాట్లాడకు సామేల్,నిన్నునమ్మి కెసిఅర్ హరీష్ రావు నీకు గిడ్డంగులచేర్మెన్ పదవి ఇస్తే లక్షల రూపాయలు దండుకున్నది వాస్తవం కదా అని ప్రశ్నించారు. మున్సిపల్ మార్కెట్ పదవులను పైసలకు అమ్ముకున్నది వాస్తవం కదా అని అన్నారు. మీ పాపాన నీళ్లందక ఎండిపోయిన పొలాలను చూసికన్నీళ్లు కార్చిన జగదీష్ రెడ్డి పైన కామెంట్ చేయడానికి సిగ్గుండాలి కదా సామేలన్న. నియోజకవర్గంలో 17 నెలలుగా నువ్వు చేసిన పనులేవ్వో కొత్తగా తెచ్చిన నిదులేవ్వో చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు. మీది ప్రజపాలానే అయితే నీ రేవంత్ రెడ్డి మంచిపనులే చేస్తే. నువ్వు తుంగతుర్తిని అభివృద్ధి చేసిన అనే నమ్మకంనీకుంటే ఇప్పుడే రాజీనామా చేసి గెలిచి నిరూపించుఅన్నారు. సొల్లు సొల్లు పొల్లు పొల్లు అపి. నీవిచ్చిన హామీలు అయిన మోత్కూర్లో బస్ డిపో. డిగ్రీ కాలేజ్ ఏర్పాటుచేయడానికి. బునాదిగాని కాల్వ నీళ్లు పారడానికి ప్రయత్నం చేయండి అని విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాకూబ్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో మోత్కూరు మండల పార్టీ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ కొండ సోమల్లు పానుగుల్ల విష్ణు గజ్జి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా పరిషత్ హై స్కూల్లో

# చట్టాలపై అవగాహన




**అక్కన్నపేట, 05 మార్చి (క్రాంతిన్యూస్ ):** అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలోని హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి గుడ్ టచ్ బాడ్ టచ్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన అక్కన్నపేట ఎస్ఐ విజయభాస్కర్ హుస్నాబాద్ షీటీమ్ బృందంఅవసరం ఉంటే తప్ప సోషల్ మీడియాను ఉపయోగించవద్దువిద్యార్థి దిశ చాలా కీలకం సక్రమ మార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి వెళ్తారుసైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలిఅక్కన్నపేట ఎస్ఐ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారుఅపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి లేకపోతే పోలీసులకు షీటీమ్స్ ను కానీ సంప్రదించాలని సూచించారుఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శ్రీదేవి ఉపాధ్యాయులు హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య హెడ్ కానిస్టేబుల్ మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంత జీవనం



రాయపర్తి 05మార్చ్ ( క్రాంతి న్యూస్): ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంత జీవనాన్ని గడిపే అవకాశం ఏర్పడుతుందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాయపర్తి మండలం కొండూరులో మంగళవారం రాత్రి నిర్వహించిన పెద్దమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ బోనాల పండుగలో పాల్గొన్నారు. కొంత సమయం పాటు బోనం ఎత్తుకున్నారు. అనంతరం ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవ సన్నిధిలో లభించిన ప్రశాంతత మరి ఎక్కడ లభించదన్నారు. ఆలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక చింతన పొందుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు లేతాకుల రంగారెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, పూస మధు, తాళ్లపల్లి సంతోష్ గౌడ్, గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసుఫ్, చందు రామ్, అశ్రఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణి



రాయపర్తి,05మార్చ్ (క్రాంతి న్యూస్): మండలంలోని మైలారం గ్రామానికి చెందిన రెడ్డబోయిన ఎల్లయ్య కుమారుడు వెంకటేష్ మృతి చెందాడు. ఈ క్రమంలో బుధవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మృతుని కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం, 5 లీటర్ల మంచి నూనె అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధులు లేతాకుల రంగారెడ్డి, లేతాకుల సుధాకర్ రెడ్డి, పరిపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గబ్బెట యాకయ్య, గూడెల్లి వెంకటయ్య, కోల యాకయ్య, బోయిని కొమురయ్య, బోయిని పెద్దులు, గబ్బెట ప్రవీణ్, భోయిని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కమిషనర్, కమిషనర్ కలిసి కావాలని సస్పెండ్ చేశారని అటెండర్ డి.మాధవి ఆత్మహత్యయత్నం



**ఖమ్మం, 05 మార్చి (క్రాంతిన్యూస్ ):** ఖమ్మం మున్సిపల్ కార్యాలయం లో పనిచేస్తున్న డి.మాధవి ( పి. హెచ్. వర్కర్ ) అటెండర్ గా నగర పాలక సంస్థ నందు 20 సం?లు గా పలు విభాగలయందు అటెండర్ గా పని చేస్తున్నది. ఆమెను శానిటరీ సూపర్ వైజర్ కి రిపోర్డు చేయమని ఆదేశించినరు కానీ ఆమె కొన్ని అనారోగ్య సమస్యల వల్ల మేయర్ , కమిషనర్ దగ్గరికి వెల్లి నన్ను అటెండర్ గానే ఉంచమని అడిగినది కమిషనర్ , మేయర్ ఓకే చెప్పగా శానిటరీ డిపార్మెంట్లో రిపోర్ట్ చేయనందున సోకస్ నోటీసు ఇచ్చారని , సోకస్ నోటీసు కి రిప్లయ్ ఇచ్చిన ఇవ్వలేదు అని అసిస్టెంట్ కమిషనర్ , కమిషనర్ కలిసి సస్పెండ్ చేశారని, బుధవారం సుమారు పదిన్నర గంటల సమయంలో కార్యాలయంలో మత్తు మాత్రలు 30 వరకు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.కార్యాలయంలో సహాయ కమిషనర్ మరియు కమిషనర్ వేధింపులు భరించలేక,ఈ ఆత్మహత్యలకు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నది.మున్సిపల్ ఆఫీస్ లో ఉన్నవారు 108 కి ఫోన్ చెయ్యగా వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపారు. ప్రస్తుతం ఐసీయూ లో చికిత్స పొందుతుంది .



## సైబర్ క్రైమ్ మోసగాళ్లు.. తస్మాత్ జాగ్రత్త..!!

### ఎస్పై చిర్ర రమేష్ బాబు..



నెల్లికుదురు, 05 మార్చి (క్రాంతిన్యూస్ ): నేటి సమాజంలో సైబర్ క్రైమ్ మోసగాళ్లపట్ల తస్మాత్ జాగ్రత్త అవసరమని చిర్ర రమేష్ బాబు సూచించారు. బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్ లో "సైబర్ నేరగాళ్లు ఘరానా మోసాలు"ప్రయాణికులకు అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్పై రమేష్ బాబు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల ఘరానా మోసాలు జిల్లాలో ఇటీవల కాలంలో బయటపడ్డ నేర్పద్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉందన్నారు. సైబర్ నేరగాండ్లు చట్టానికి దొరకకుండా పద్ధతిలో తమ మోసాలను వినూత్న పద్ధతిలో ప్రజలను మోసం చేస్తున్నారని, ఏఎస్ఐ నందు మినీ బ్యాంక్ నిర్వాహకునికి ఫోన్ చేసి డబ్బులు ఫోన్ పే చేయించుకున్న పోలీస్ స్టేషన్ నుండి ఏఎస్ఐ ని మాట్లాడుతున్నానని మాటలు కలిపి, ఎస్పై కూతురు హాస్పిటల్ లో ఉందని ఆరోగ్యం బాగాలేదని ట్రీట్మెంట్కు డబ్బులు కావాలని క్యాస్ట్ ఇస్తానని ఫోన్ పే చేయాలని కోరిన సైబర్ నేరగాన్లు కొద్దిసేపటి తర్వాత ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ అని రావడంతో తాను మోసపోయానని తెలిసి ఇటీవల పక్క మండలమైన నర్సింహులపేటలో జరిగిన సంఘటన ఉదాహరణగా చెప్పవచ్చని అన్నారు. అందువలన ప్రజలు ఎవరు కూడా పోలీసులమని ఫోన్ చేసి డబ్బులు పంపమంటే పంపి మోసపోవద్దని సైబర్ నేరస్తుల వలలో చిక్కి డబ్బులు పోగు పోగొట్టుకోవద్దని ఎవరైనా ఈ విధంగా సైబర్ నేరాలకు పాల్పడేవారు వినూత్న పద్ధతిని అందించడం జరుగుతుందన్నారు మీ అబ్బాయిని గంజాయి కేసులో ఉన్నాడని లేని ఎడల కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఫోన్పే ద్వారా డబ్బులు పంపమని లేక ఓటీపీ చెప్పమని కోరడంతో గుర్తుతెలియని వారికి మన వ్యక్తిగత విషయాలు తెలియపరచినచోవారి చేతిలో మోసపోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి ఫేక్ కాల్స్ చేసినట్లయితే వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చేయాలని కోరారు. ఏఎస్ఐ యాకస్వామి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సరైన సమయానికి పోలీస్ వాహనంలో విద్యార్థిని పరీక్ష కేంద్రానికి తరలించిన ఘనపూర్ సిఐ వేణు.



స్టేషన్ఘనాపూర్,05మార్చి (క్రాంతిన్యూస్ ): బుధవారం నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మొదలయ్యాయి.కాగా జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలో పరీక్ష రాసేందుకు ఒక విద్యార్థి కన్ఫ్యూజ్ అయి మరో సెంటర్ కు వెళ్లాడు.అది గమనించిన ఘనపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు తక్షణమే స్పందించి ఆ విద్యార్థిని సరియైన పరీక్ష కేంద్రానికి తన పోలీస్ వాహనంలో తీసుకెళ్లి పరీక్ష రాసేందుకు ఏర్పాటు చేయించారు.సీఐ చేసిన సహాయానికి విద్యార్థి కృతజ్ఞతలు తెలిపాడు.సిఐ ని పలువురు కొనియాడారు.

## పురపాలకంతో పాలన మరింత సౌలభ్యం.

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో నూతన మున్సిపాలిటీ అన్ని రకాలుగా అభివృద్ధి.



ఖమ్మం, 05 మార్చి (క్రాంతిన్యూస్ ): పంచాయతీలతో పోలిస్తే పురపాలకంతో పాలన మరింత సౌలభ్యంగా మారుతుందని, మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో ఏదులాపురం నూతన మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ తుంబూరు దయాకర్ రెడ్డి, టీ.పీ.సీ.సీ మెంబర్ ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏర్పడ్డ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 12 గ్రామాల ముఖ్యనాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో తొలుత ఆయా గ్రామాల నాయకులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అనంతరం ముఖ్యఅతిథులుగా హాజరై దయాకర్ రెడ్డి, కల్లెం వెంకట్ రెడ్డి, బైరు హరినాథబాబు, ధరావత్ రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ, ఖమ్మం రూరల్ మండలంలో విలీనమై ఉన్నప్పుడే పై 12 గ్రామాలను గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ హయంలో శీనన్న నేతృత్వంలో అభివృద్ధి పరుచుకున్నామని తెలిపారు. ప్రస్తుతం అవి మున్సిపాలిటీలోకి రావడం ద్వారా పాలన మరింత సౌలభ్యమై అన్ని రకాలుగా అభివృద్ధి చెందే అవకాశంఉందని పేర్కొన్నారు. త్వరలోనే మున్సిపాలిటీకి ఎన్నికలు వస్తాయని అప్పటిలోగా పార్టీని ఇంకా మరింత పటిష్ట పరుచుకోవాలని ఆయా ప్రాంతాల నాయకులకు సూచించారు. తాజా సమాచారం ప్రకారం 32వార్డులుగా ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడిందన్నారు. అంటే ఒక్కో ప్రాంతం నాలుగైదు డివిజన్లుగా విభజించబడిందని తెలిపారు. దీని ద్వారా ఆయా ప్రాంతాల్లో పాలన మరింత మెరుగుపడి ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ధీటుగా పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. పంచాయతీలుగా ఉన్నప్పుడే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మున్సిపల్ పాలన మొదలయ్యాక డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచుకుందామని తెలిపారు. బీటీ రోడ్లకు ప్రతిపాదనలు పంపి నిధులు కూడా మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. ఇంకా అనేక రకాలుగా నాయకుల సమిష్టి కృషితో ఏదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని వారు పేర్కొన్నారు.

# జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు

## ప్రకటించిన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్



హైదరాబాద్, మార్చి 5 (క్రాంతిన్యూస్ ) : ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా తన సోదరుడు కొణిదెల నాగబాబు పేరును జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ బుధవారం ప్రకటించారు. తెలుగు రాష్ట్రాల్లో ఖాళీ అవుతున్న ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. మంగళవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఏపీ అసెంబ్లీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి 164 మంది సభ్యుల బలం ఉంది. దీంతో నాగబాబు ఎన్నిక లాంఛనం కానున్నది.

# ఇంటర్ ప్రశ్నపత్రంలో తప్పులు

## రెండు ప్రశ్నలకు సరిగా ప్రింట్ కాని డయాగ్రంలు



అమరావతి, మార్చి 5 (క్రాంతిన్యూస్ ): ఇంటర్ పరీక్షల్లో తప్పులు దొర్లుతూనే ఉన్నాయి. ఈ నెల 1న జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం తెలుగు ప్రశ్నపత్రంలో తప్పులు దొర్లగా.. తాజాగా బుధవారం జరిగిన ఇంటర్ రెండో సంవత్సరం ఇంగ్లీషు ప్రశ్నపత్రంలో కూడా రెండు తప్పులు కనిపించాయి. డయాగ్రాం ఆధారంగా ఇచ్చిన రెండు ఐదు మార్కుల ప్రశ్నలకు డయాగ్రాంలు సరిగా ప్రింట్ కాలేదు. డయాగ్రాంలలో ఇచ్చిన అంకెలు, పదాలు మసక (బ్లర్)గా కనిపించడంతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. ఈ సమస్యను గుర్తించిన ఇంటర్ విద్యా మండలి అధికారులు వెంటనే స్పందించి.. సరిగా కనిపించని అంకెలు, పదాలను ఇన్విజిలేటర్ల ద్వారా బోర్డులపై రాయించారు. కొన్నిచోట్ల మౌఖికంగా విద్యార్థులకు వాటిని తెలియజేశారు. మరికొన్ని చోట్ల తెల్ల కాగితంపై రాసి విద్యార్థులకు పంచి పెట్టారు. కాగా, ప్రశ్నపత్రాల రూపకల్పన, ముద్రణకు ఇచ్చే ముందు పరిశీలించడంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యమే ఈ తప్పిదాలకు కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇంగ్లీషు పేపర్‌లో వచ్చిన తప్పులపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తప్పు వచ్చిన రెండు ప్రశ్నలకు అదనపు మార్కులు వేయాలని పేరెంట్స్ అసోసియేషన్ నేతలు డిమాండ్ చేశారు.

# ‘ఢిల్లీ’ని మించి జగన్ అవినీతి

## పాతికేళ్ల వరకు మద్యం ఆదాయం తాకట్టు

-జగన్ అవినీతితో పోల్చితే ఢిల్లీ లిక్కర్ స్కామ్ చిన్నదే

-జగన్, కేజ్రీ ప్రయోగాలు విఫలం

-జనాభా పెరుగుదల రాజకీయ సమస్య కాదు

-ఏపీ ప్రజలు పూర్తిగా మా వైపే.. పట్టభద్రుల ఫలితాలే నిదర్శనం..

- ఢిల్లీలో సీఎం చంద్రబాబు



న్యూఢిల్లీ, మార్చి 5(క్రాంతిన్యూస్ ): ఏపీలో మద్యం అమ్మకాల పేరిట జరిగిన భారీ కుంభకోణం ముందు ఢిల్లీ స్కామ్ చాలా చిన్నదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భూఆక్రమణలు, గంజాయి, మాదక ద్రవ్యాలు, అమ్మాయిల అక్రమ సరఫరా వంటి హేయమైన నేరాలకు గత ప్రభుత్వంలో పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకోసం రూపొందించిన రెండు బిల్లులకు ఆమోదం తెలపాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను కోరినట్టు చంద్రబాబు తెలిపారు. ఆయన బుధవారం ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. ఏపీ ప్రజలు పూర్తిగా కూటమి వైపే ఉన్నారని చెప్పారు. ‘పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు బ్యాంకు 60 నుంచి 67.5 శాతానికి పెరిగింది. సంపదను సృష్టించడం, అభివృద్ధి చేయడం, సంక్షేమం, సాధికారికత అనేవి నిరంతర ప్రక్రియ. సంపద పెంచకపోతే ఎలా పంచగలం? అప్పులతో ఆర్థిక సుస్థిరత సా??ధించలేం. ఏపీలో నాడు జగన్ ప్రభుత్వం, ఢిల్లీలో నిన్నటిదాకా కేజ్రీవాల్ ప్రభుత్వం చేసిన ప్రయోగాలు విఫలమయ్యాయి. దీనినుంచి నేతలు గుణపాఠాలు నేర్చుకోవాలి. గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు భారీ అవకాశాలు ఉన్నాయి.

ఎగుమతులు చేసేందుకు అద్భుతమైన పోర్టులు ఉన్నాయి. పరిశ్రమలకు, పెట్టుబడులకు మా రాష్ట్రం స్థావరంగా మారుతోంది. దాదాపు రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఇప్పటివరకు ఏపీకి వచ్చాయి’ అని తెలిపారు.

### పరిజ్ఞానం వేరు...భాష వేరు

జనాభా తగ్గినంతమాత్రాన రాష్ట్రాలకు నష్టం వస్తుందనేది ఊహాగానం మాత్రమేనని సీఎం అన్నారు. ‘డీలిమిటేషన్ నిరంతర ప్రక్రియ. మహిళలకు రిజర్వేషన్ కల్పించాల్సి ఉంది. ఈవిషయంపై సమయం వచ్చినప్పుడు మాట్లాడతాను. ప్రస్తుతం జనాభా నియంత్రణ కన్నా జనాభా నిర్వహణపై దృష్టి కేంద్రీకరించడం అవసరం. జనాభా రాజకీయ సమస్య కానే కాదు. మాతృభాషను ప్రోత్సహించాల్సిందే. ఇంగ్లీష్ జీవనోపాధికి మాత్రమే ఉపయోగపడే భాష. గత ప్రభుత్వం అనాలోచితంగా ఇంగ్లీష్ విద్యను ప్రోత్సహించింది. నిజానికి పరిజ్ఞానం వేరు...భాష వేరు. భాష కమ్యూనికేషన్‌కు సాధనం మాత్రమే. నేను ప్రతి యూనివర్సిటీలో 5 నుంచి 10 భాషలను నేర్చుకునే విధంగా ప్రోత్సహిస్తున్నాను. అంతర్జాతీయ భాషలు నేర్చుకుని ఉపాధి కోసం ఉపయోగించుకోవచ్చు. హిందీ ప్రజల మధ్య సంబంధాలు పెరిగేందుకు దోహదం చేస్తుంది’ అని తెలిపారు.

# అనంతలో తాగునీటి సమస్య తీవ్రం

-అధ్వానంగా తయారైన విశాఖ-రాయగఢ్ రోడ్డు

-జీరో అవర్‌లో నియోజకవర్గ సమస్యల ప్రస్తావన



అమరావతి, మార్చి 5(క్రాంతిన్యూస్ ): రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల ప్రధాన సమస్యలను పలువురు ఎమ్మెల్యేలు అసెంబ్లీ జీరో అవర్‌లో ప్రస్తావించారు. ప్రాధాన్యతా ప్రాతిపదికన వాటిని పరిష్కరించాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ వెంటనే సెరీ కల్చర్ ప్రోత్సాహకాలను పునరుద్ధరించాలని కోరారు. ‘అనంతపురంలో తాగునీటి సమస్య పెరిగింది. రాప్తాడు నియోజకవర్గంలో 36 గ్రామ పంచాయతీల్లో సమస్య తీవ్రంగా ఉంది. దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి’ అని ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబి నాయన(ఆర్‌వీఎసకేకే రంగారావు) మాట్లాడుతూ, ‘విశాఖపట్నం– రాయగఢ్ రహదారి మధ్యలో రెండు చోట్ల అధ్వానంగా మారింది. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలి’ అని కోరారు. గౌతు శిరీష రహదారుల దుస్థితిని ప్రస్తావించారు. రోడ్ల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీచేసే ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు జిల్లా కేంద్రంలో మాత్రమే ఏర్పాటు చేయడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని బెందాళం అశోక్ కోరారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని శ్రీరామ్ రాజగోపాల్ కోరారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఏసీబీ ఫోన్ నంబర్లు ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు. ఆటోవాలాలను ఇబ్బంది పెడుతున్న జీవో 8 రద్దు చేయాలని ఎమ్మెల్యే బొండా ఉమ కోరారు. గాజువాకలో స్టీల్ ప్లాంట్ కేటాయించినప్పుడు ఇచ్చిన ప్లాట్లపై తిరిగి సర్వే చేసి, సమగ్ర డేటా ఆన్‌లైన్‌లో ఉంచాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కోరారు. గృహ నిర్మాణ పథకంలో గతంలో ఇళ్లు కేటాయించినా కట్టుకోని లబ్ధిదారులకు కొత్త పథకం వర్తింపజేయాలని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కోరారు. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, ‘నాగార్జున సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు.

### జీరో అవర్ ప్రస్తావనలకు సమాధానాలేవి?

సీనియర్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, ‘జీరో అవర్‌లో సభ్యులు ప్రస్తావించిన సమస్యలకు సమాధానాలు రావట్లేదు. సభ్యుల విన్నపాలు అరణ్య రోదనగా మారాయి. వాటిని సంబంధిత శాఖల మంత్రులకు పంపి సమాధానాలు వచ్చేలా చూడాలి’ అని కోరారు. దీనిపై ఉపసభాపతి రఘురామకృష్ణరాజు స్పందిస్తూ... ‘అధికారులకు ఆదేశాలు జారీ చేస్తాం. సమాధానాలు వచ్చేలా చర్యలు తీసుకుంటాం’ అని సభకు హామీ ఇచ్చారు.

# తెలంగాణలో అత్యధికంగా జనాభా ఉన్న మాదిగల కు జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలి



**హనుమకొండ 05 మార్చ్ (క్రాంతిన్యూస్):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఎస్సీ కమ్యూనిటీ హాల్ గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన గౌరవ జస్టిస్ షమిం అక్తర్ నివేదికలో ఉన్న లోపాలను సరి చేసి ఎస్సిలలోని ఉన్న అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందేలా చూడాలనీ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ అన్నారు. ఈ రోజుధర్మసాగర్ మండల కేంద్రములోనీ ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుసోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గంగారపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లుగా జరిగిన పోరాటం మాదిగలకు న్యాయంగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ వాట రావాలని చెయ్యటం జరిగిందని కానీ ఇప్పుడు తెలంగాణాలో అత్యధికంగా జనాభా ఉన్న మాదిగలకు11శాతం రావల్సి ఉండగా కమిషన్లో ఉన్న లోపం కారణంగా మాదిగలకు9శాతం మాత్రమే వచ్చిందని దాన్ని వెంటనే సవరించి మాదిగల జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు.రేపు ప్రభుత్వం చేపట్టబోయే మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని లేని పక్షంలో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మరో ఉద్యమానికి సిద్ధమవుతమని హెచ్చరించారు. ఉమ్మడి ఎస్సీలను మూడు గ్రూపులుగా కాకుండా పాత పద్ధతిలో ఉన్న విధంగా నాలుగు ఏ బి సీ డీ లుగా వర్గీకరణ చెయ్యాలని కోరారు. ఈకార్యక్రమంలోపుట్ట ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు,మాచర్ల బాబు మాదిగ,విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు, సింగారపు పవన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు,చిలుక రాజు మాదిగ,ఎంఆర్పిఎస్ మండల నాయకులు డప్పు కళాకారులు కొట్టే శంకర్ మాదిగ,కొంపాటి స్వామి,సంద్ర సందీప్, గంగారపుశ్రీధర్ మునిగాల శ్రీపాల్, సింగారపుజనార్ధన్,బొడ్డు కమలాకర్ మాదిగ, పుట్ట నరేష్ మాదిగ,గంగారపు అజిత్ మాదిగ,పులిపాక రాహుల్ మాదిగ, మాచర్ల పౌల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టిసి డిపో మేనేజర్ నిర్లక్ష్యం వల్ల ప్రతి రోజు ప్రయాణికులకు ఇక్కట్లు



**హుస్నాబాద్, 05మార్చి(క్రాంతిన్యూస్):** బస్ సర్వీసులను నడపడంలో సమయపాలన పాటించడంలో పట్టించుకోని ఆర్టిసి ఉన్నతాధికారులు ఎస్టిఐ,కంట్రోలర్,ఎయం.ఎఫ్ ఏమి చేస్తున్నారు కరీంనగర్ హుస్నాబాద్ బస్టాండ్ లో పత్తాకు లేని ప్యాసింజర్ గైడ్ లు విధుల పట్ల నిర్లక్ష్యం చేసే ఆర్టిసి అధికారులపై చర్యలు తీసుకోవాలి గడిపె మల్లేశ్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు డిమాండ్ హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ఏకైక ఆర్టిసి బస్ డిపో వుండడంతో గ్రామీణ పట్టణ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు హుస్నాబాద్ డిపో మేనేజర్ నిర్లక్ష్యం పనితీరు వల్ల రోజు అవస్థలు పడుతున్నా ఆర్టిసి ఉన్నతాధికారులు స్పందించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు బుధవారం నాడు ఆయన విలేఖరులతో మాట్లాడుతూ హుస్నాబాద్ నుండి కరీంనగర్, హుజురాబాద్, జనగాం,హైదరాబాద్ వెళ్లాల్సిన బస్ లను సికింద్రాబాద్ వరకే పరిమితం చేసి వివిధ రూట్లలో నడిసే బస్ సర్వీసులను డిపో మేనేజర్ ఎస్టీఐ,కంట్రోలర్లు అర్ధతారంగ రద్దు చేయడం వల్ల ప్రతి రోజు గంటల తరబడి ప్రయాణికులు బస్సుల కోసం అనేక అవస్తలు పడుతున్నారని ఇట్టి విషయంలో గత రెండు మాసాల క్రితం డయల్ యువర్ ఆర్ ఎం కార్యక్రమంలో కరీంనగర్ ఆర్టిసి ఆర్ఎం దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి స్పందన లేదని ఆయన అన్నారు హుస్నాబాద్ డిపో లో పని చేస్తున్న ఎస్టిఐ,కంట్రోలర్లు, ఎ.యం.ఎఫ్ విధుల పట్ల నిర్లక్ష్యం చేయడం వల్ల బస్సులు సమయపాలనకు నడిపించుకుండా చేయడం వల్ల వచ్చిన బస్సుల్లో కేపాసిటికి మించి ప్రయాణికులు ఉండడంతో అనేక ఇబ్బందులు పడుతు బస్సు ఎక్కితే గమ్యం చెరుతామో లేదో బస్సులు కండిషన్ సరిగ్గా లేక బస్సులకు ఎక్కడ ఏమౌతుందో ఎడ బస్ అగిపోతుందనే బయం మధ్య ప్రయాణికులు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని బస్సుల్లో కేపాసిటికి మించి ప్రయాణికులు ప్రయాణిస్తున్న శాఖ వెహికిల్ ఇన్స్పెక్టర్ లు తనిఖీలు ఎక్కడ జరగడం లేదని ఆర్టిసి బస్సులకు ప్రభుత్వ నిబంధనలు వర్తించవా అంటు అధికారుల పనితీరుపై గడిపె మల్లేశ్ ఘాటుగా విమర్శించారుకరీంనగర్,హుస్నాబాద్ బస్టాండ్ ఇతర సెంటర్ లో ప్యాసింజర్ గైడ్ లు సరిగ్గా పని చేయడం లేదని ఇందుకు డిఎం పనితీరు అద్దం పడుతుందని ప్రయాణికులకు తగిన విధంగా బస్ సర్వీసులను నడిపించాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా డిపో మేనేజర్,ఎస్టీఐ, కంట్రోలర్లు,ఎ.యం,ఎఫ్, ప్యాసింజర్ గైడ్ ల పని తీరు మార్చుకోవాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా ఆర్టిసి అధికారులపై శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యం.డి,ఈడి,జిల్లా అధికారులను గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు

# స్నేహితుల కొట్లాట.. ఒకరి మృతి

-మద్యం మత్తులో గొడవ

-హత్య కేసు నమోదు



అత్తిలి, మార్చి 5 (క్రాంతిన్యూస్ ): పాత గొడవను పురస్కరించుకుని మద్యం మత్తులో ఇద్దరు స్నేహితుల మధ్య గొడవ జరిగింది. అత్తిలి మండలం దంతుపల్లి గ్రామంలో జరిగిన ఈ సంఘటనలో ఒకరు మృతి చెందారు. పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు అత్తిలి మండలం దంతుపల్లి గ్రామానికి చెందిన జుత్తిగ వీరాంజనేయులు (35) కొబ్బరికాయల దింపు పనికి వెళుతుంటాడు. అదే గ్రామానికి చెందిన కడలి వెంకటేశ్వరరావు అలియాస్ వెంకట నారా యణ, జుత్తిగ వీరాంజనేయులు స్నేహితులు. వీరిద్దరు కలిసి తరచు మద్యం సేవిస్తూ ఉం టారు. ఆరు నెలల క్రితం వీరాంజనేయులు, అతని స్నేహితుడు వెంకటేశ్వరరావు కుడి చెవి వద్ద కత్తితో గాయం చేశాడు. అప్పటి నుంచి వెంకటేశ్వరరావు కక్ష పెంచుకున్నాడు. మంగళ వారం మధ్యాహ్నం సమయంలో ఇద్దరు కలిసి మహంకాళమ్మ ఆలయం వద్ద బల్లపై కూర్చుని మద్యం సేవించారు. ఈ సమయంలో పాత గొడవను పురస్కరించుకుని ఇద్దరు ఘర్షణ పడ్డారు. కడలి వెంకటేశ్వరరావు రాయితో వీరాం జనేయుల తల, ముఖంపై కొట్టి పక్కనే ఉన్న పంట కాలువలో పడేసి ఇంటికి వెళ్లిపోయాడు. రాత్రి సమయానికి వీరాంజనేయులు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెంకటేశ్వర రావును నిలదీయగా తానే రాయితో కొట్టి హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని కాలువలో పడి ఉన్న మృతదేహాన్ని బయటకు తీసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అత్తిలి ఎస్ఐ పి ప్రేమ రాజు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య వెంకటలక్ష్మి, ఒక కుమార్తె ఉన్నారు. భార్యభర్తల గొడవలతో భార్య రెండేళ్ల క్రితం పుట్టింటికి వెళ్ళిపోయింది. వెంకటేశ్వరరావు అల్లరి చిల్లరగా తిరుగుతుంటాడని తెలిసింది. మృతుడి సోదరి మట్టపర్తి మంగాయమ్మ ఫిర్యాదు మేర కు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని ఎస్ఐ పి.ప్రేమరాజు తెలిపారు.

### అనుమానాస్పదస్థితిలో యువతి మృతి

బుట్టాయగూడెం, మార్చి 5 (క్రాంతిన్యూస్ ): అనుమానాస్పదస్థితిలో యువతి మృతి చెందిన ఘటన బుధవారం మండలంలోని బురుగువాడలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బొడ్డ రేఖ మాధవి(22) బుధవారం బురుగువాడలోని తన ఇంటిలో ఉరి వేసుకుని మరణించింది. ఆమెకు 8 నెలల క్రితం బొడ్డ పండు సాయికిరణ్‌తో వివాహం జరిగింది. రేఖమాధవి జంగారెడ్డిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫైనలియర్ డిగ్రీ చదువుచుండగా సాయికిరణ్ వెటర్నరీ పూర్తిచేసి ఖాళీగా ఉంటు న్నాడు. యువతి మృతి సమాచారం అందుకున్న జీలుగుమిల్లి సీఐ వెంకటేశ్వరావు, బుట్టాయగూ డెం ఎస్సై దుర్గా మహేశ్వరావు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరి యా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి బంధువులు భర్తపై అనుమానం వ్యక్తం చేశారు. ఎస్సై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

### తల్లి మందలించిందని.. కొడుకు ఆత్మహత్య

ముదినేపల్లి, మార్చి 5 (క్రాంతిన్యూస్ ): స్నేహితులతో తిరగడం మాని కూలి పనులకు వెళ్లమని తల్లి మందలించడంతో కొడుకు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ముదినేపల్లి మండలం వడాలి గ్రామంలో జరిగింది. కటికల నాగబాబు (18) కొంత కాలంగా కూలి పనుల కు వెళ్లకుండా ఖాళీగా తిరుగుతున్నాడు. మంగళ వారం రాత్రి అతని తల్లి కుమారుడిని మందలించింది. దీంతో మనస్తాపానికి గురైన నాగబాబు ఎలుకలు మందు మింగి ఆత్మహ త్యకు పాల్పడ్డాడు. వెంటనే అతనిని ఆసుపత్రికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. నాగబాబు మృతదేహానికి గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించి కేసు నమోదు చేసి ఎస్ఐ వీరభద్రరావు దర్యాప్తు చేస్తున్నారు.

# బెస్ట్ పోస్టాఫీస్ స్కీమ్స్.. చిన్న పెట్టుబడితో భారీ రిటర్న్స్.. రూ. లక్షల్లో ట్యాక్స్ బెనిఫిట్స్!

పెట్టుబడుల కోసం ఎన్నో పథకాలు ఉన్నప్పటికీ పోస్టాఫీస్ సేవింగ్స్ స్కీమ్స్ (POSS) సురక్షిత పెట్టుబడి సాధనాలుగా ఉన్నాయి. ఇక్కడ కేంద్ర ప్రభుత్వం మద్దతు ఉంటుంది కాబట్టి గ్యారెంటీ రిటర్న్స్ ఉంటాయి. వీటిల్లో నిర్దిష్ట వడ్డీ రేట్లను బట్టి నిర్ణీత కాలానికి ఇంత రిటర్న్స్ అని ఉంటాయి. ఇది పెట్టుబడిపై ఆధారపడి ఉంటుంది. చిన్న మొత్తాల్లో కూడా ఇన్వెస్ట్ చేసేందుకు ఇక్కడ మనకు అవకాశం ఉంటుంది. ఇంకా చాలా పథకాల్లో పన్ను ప్రయోజనాలు ఉంటాయి. ఇందుకు పాత పన్ను విధానంలోని సెక్షన్ 80C అవకాశం కల్పిస్తుంది. దీని కింద ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు. ఇవి రిస్క్ లేని పెట్టుబడి పథకాలు కాబట్టి చాలా మంది పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. వీటిల్లో ఏమేం ఉన్నాయో తెలుసుకుందాం.

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (PPF)- లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్ల కోసం ఇది బెస్ట్ స్కీమ్ అని చెప్పొచ్చు. ఇక్కడ ట్రిపుల్ టాక్స్ బెనిఫిట్స్ ఉంటాయి. దీంట్లో పెట్టుబడులు, వడ్డీ ఆదాయం, మెచ్యూరిటీ రిటర్న్స్‌పై ట్యాక్స్ ఉండదు. ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 500 తో అకౌంట్ తెరవొచ్చు. గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడి పెట్టొచ్చు. ప్రస్తుతం దీంట్లో వడ్డీ రేటు వార్షిక ప్రాతిపదికన 7.10 శాతంగా ఉంది. వరుసగా 15 ఏళ్లు పెట్టుబడులు పెట్టాలి.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (NSC)- ఈ పథకంలో కూడా గ్యారెంటీ రిటర్న్స్ వస్తాయి. పన్ను ప్రయోజనాలు పొందొచ్చు. ఇక్కడ కూడా ఆర్థిక సంవత్సరంలో రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడులపై పన్ను ఆదా చేసుకోవచ్చు. దీంట్లో కనీసం రూ. 1000 నుంచి పెట్టుబడి పెట్టొచ్చు. గరిష్ట పరిమితి లేదు. ఇక్కడ ఐదేళ్లు టెన్యూర్‌గా ఉంది. ప్రస్తుతం దీంట్లో వడ్డీ రేటు 7.70 శాతంగా ఉంది. దీంట్లో కూడా వడ్డీ ఆదాయంపై ట్యాక్స్ పడుతుంది. పెట్టుబడులపై ట్యాక్స్ ఉండదు.

సుకన్య సమృద్ధి యోజన (SSY)- ఇది కేవలం ఆడపిల్లల కోసమే ఉద్దేశించిన పథకం. ఇక్కడ కూడా పన్ను ప్రయోజనాలు ఉంటాయి. దీంట్లో ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 250 ఇన్వెస్ట్ చేయొచ్చు. గరిష్టంగా రూ. 1.50 లక్షలు పెట్టుబడి పెట్టొచ్చు. దీంట్లో కూడా వడ్డీ ఆదాయం, మెచ్యూరిటీ రిటర్న్స్‌పై ట్యాక్స్ ఉండదు. సెక్షన్ 80c కింద రూ. 1.50 లక్షల పన్ను మినహాయింపు పొందొచ్చు. పెట్టుబడులపైనా ట్యాక్స్ ఉండదు. ప్రస్తుతం దీంట్లో 8.20 శాతం వడ్డీ రేటు ఉంది.

సీనియర్ సిటిజెన్స్ సేవింగ్స్ స్కీమ్- ఇది కేవలం సీనియర్ సిటిజెన్ల కోసమే తీసుకొచ్చిన పథకం. దీంట్లో కూడా 8.20 శాతం వడ్డీ రేటు ఉంది. దీంట్లో నగదు మొత్తం ఒకేసారి ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం ఉంటుంది. కనీసం రూ. 1000 నుంచి గరిష్టంగా రూ. 30 లక్షల వరకు పెట్టుబడి పెట్టాలి. దీంట్లో కూడా సెక్షన్ 80C ట్యాక్స్ బెనిఫిట్స్ ఉంటాయి. ఇక్కడ పెట్టుబడులపై ట్యాక్స్ లేదు కానీ వడ్డీ ఆదాయంపై ట్యాక్స్ పడుతుంది.

పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ (POTD)- ఐదేళ్ల పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్‌లో కూడా ట్యాక్స్ బెనిఫిట్స్ ఉంటాయి. ఇక్కడ టెన్యూర్ ఐదేళ్లుగా ఉంటుంది. వడ్డీ రేటు ప్రస్తుతం 7.50 శాతంగా ఉంది. కనీసం రూ. 1000 తో చేరొచ్చు. గరిష్ట పరిమితి లేదు. ఎంతైనా ఇన్వెస్ట్ చేయొచ్చు. దీంట్లో పెట్టుబడిపై ట్యాక్స్ లేదు. కానీ వడ్డీ ఆదాయంపై ట్యాక్స్ పడుతుంది.

# ఎస్‌బీఐ కొత్త స్కీమ్.. మామూలు కంటే ఎక్కువ వడ్డీ

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని ప్రారంభించింది. 60 ఏళ్ళు అంతకంటే ఎక్కువ వయసు వారికి సురక్షితమైన, ఆకర్షణీయమైన పెట్టుబడి ఎంపికను అందించడం, వారి పదవీ విరమణ సంవత్సరాల్లో స్థిరమైన రాబడి, ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడం ఈ పథకం లక్ష్యం.




పథకం ముఖ్య లక్షణాలు

అధిక వడ్డీ రేట్లు: సీనియర్ సిటిజన్లు సాధారణ డిపాజిటర్లకు అందించే ప్రామాణిక ఎఫ్‌డీ రేట్ల కంటే 0.50% అదనపు వడ్డీ రేటు నుండి ప్రయోజనం పొందుతారు. దీంతో వారి పెట్టుబడులపై అధిక రాబడులు లభిస్తాయి.

ఫ్లెక్సిబుల్ కాలపరిమితి ఎంపికలు: ఈ పథకం అనేక రకాల కాలపరిమితి ఎంపికలను అందిస్తుంది. కస్టమర్లు వారి ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా వ్యవధిని ఎంచుకోవచ్చు. కాలపరిమితి స్వల్పకాలిక డిపాజిట్ల నుంచి 10 ఏళ్ల వరకు దీర్ఘకాలిక ఎంపికల వరకు ఉంటుంది.

త్రైమాసిక చెల్లింపు: క్రమానుగత ఆదాయాన్ని కోరుకునేవారికి, ఈ పథకం త్రైమాసిక చెల్లింపు ఎంపికను అందిస్తుంది. లిక్విడిటీ, స్థిరమైన నగదు ప్రవాహాన్ని నిర్ధారిస్తుంది.

సేఫ్టీ అండ్ సెక్యూరిటీ: ప్రభుత్వ మద్దతుతో చేపట్టిన ఈ పథకం డిపాజిట్ల భద్రతకు హామీ ఇస్తుంది. డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) కింద డిపాజిట్లకు రూ .5 లక్షల వరకు బీమా ఉంటుంది.

అర్హత, దరఖాస్తు ప్రక్రియ

60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్లకు ఈ స్కీమ్ ప్రత్యేకంగా అందుబాటులో ఉంది. ఆసక్తి ఉన్నవారు ఏదైనా ఎస్‌బీఐ శాఖను సందర్శించి లేదా బ్యాంక్ అధికారిక ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ దరఖాస్తు ప్రక్రియ కూడా సరళంగానే ఉంటుంది. వయస్సు, గుర్తింపు, చిరునామా రుజువు వంటి ప్రాథమిక డాక్యుమెంటేషన్ ఉంటే చాలు.

# అల్ట్రావయొలెట్ తొలి ఎలక్ట్రిక్ స్కూటర్.. 261 కి.మీ. రేంజ్

ఎలక్ట్రిక్ బైక్‌లు తయారు చేసే అల్ట్రావయొలెట్ ఆటోమోటివ్ తన మొదటి ఎలక్ట్రిక్ స్కూటర్ టెస్సెరాక్ట్ విడుదలతో ఎలక్ట్రిక్ స్కూటర్ల మార్కెట్లోకి బోల్డ్ ఎంట్రీ ఇచ్చింది. బెంగళూరులో జరిగిన కంపెనీ "ఫాస్ట్ ఫార్వర్డ్ ఇండియా" కార్యక్రమంలో తమ తొలి ఎలక్ట్రిక్ స్కూటర్‌తోపాటు అడ్వెంచర్-ఫోకస్డ్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ 'షాక్ వేవ్'ను ఆవిష్కరించింది.



ఫ్యూచరిస్టిక్ ఎలక్ట్రిక్ స్కూటర్

అల్ట్రావయొలెట్ టెస్సెరాక్ట్ ఫ్యూచరిస్టిక్ ఎలక్ట్రిక్ స్కూటర్. మొదటి 10,000 కొనుగోలుదారులకు మాత్రమే రూ .1.20 లక్షలకు (ప్రారంభ ధర) లభిస్తుంది. ఆ తర్వాత రూ .1.45 లక్షలు పెట్టి కొనాల్సి ఉంటుంది. టెస్సెరాక్ట్ అత్యాధునిక ఫీచర్లు, ఆకట్టుకునే పనితీరును కలిగి ఉంటుందని కంపెనీ చెబుతోంది. 20.1 బీహెచ్‌పీ పవర్ మోటార్ తో నడిచే ఈ స్కూటర్ గరిష్టంగా గంటకు 125 కిలోమీటర్ల వేగాన్ని అందిస్తుంది. కేవలం 2.9 సెకన్లలో 60 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 261 కి.మీ.ల రేంజ్ అందిస్తుంది.

7 అంగుళాల టీఎఫ్‌టీ టచ్ స్క్రీన్ డిస్‌ప్లే, డ్యూయల్ ఛానల్ ఏబీఎస్, ట్రాక్షన్ కంట్రోల్, డైనమిక్ స్టెబిలిటీ కంట్రోల్ వంటి అధునాతన ఫీచర్లను టెస్సెక్ట్ కలిగి ఉంది. రాడార్ అసిస్టెడ్ కొలిషన్ అలర్ట్స్, బ్లైండ్ స్పాట్ డిటెక్షన్, ఓవర్ టేక్ అలర్ట్స్ వంటి సెగ్మెంట్ ఫస్ట్ టెక్నాలజీలను ఇందులో పొందుపరిచారు. ఈ స్కూటర్‌లో విశాలమైన 34-లీటర్ల అండర్-సీట్ స్టోరేజ్ ఇచ్చారు. యుద్ధ హెలికాప్టర్ల ప్రేరణతో దీని సొగసైన డిజైన్‌ను రూపొందించారు.

షాక్‌వేవ్.. తొలి ఎలక్ట్రిక్ ఎండ్యూరో బైక్

టెస్సెరాక్ట్ తో పాటు అల్ట్రావయొలెట్ భారతదేశపు మొట్టమొదటి రోడ్-లీగల్ ఎలక్ట్రిక్ ఎండ్యూరో మోటార్ సైకిల్ అయిన షాక్ వేవ్ ను కూడా లాంచ్ చేసింది. మొదటి 1,000 కొనుగోలుదారులు రూ .1.50 లక్షలకు (ఆ తర్వాత రూ .1.75 లక్షలు) దీన్ని సొంతం చేసుకోవచ్చు. అడ్వెంచర్ ఔత్సాహికుల కోసం ఈ బైక్‌ను రూపొందించారు. 4 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ ఉన్న ఈ బైక్ 165 కిలోమీటర్ల రేంజ్‌ను అందిస్తుంది. గంటకు గరిష్టంగా 120 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లవచ్చు. ఈ బైక్ 2.9 సెకన్లలోనే 60 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది.

షాక్‌వేవ్ కఠినమైన డిజైన్ లాంగ్-ట్రావెల్ సస్పెన్షన్, వైర్-స్పోక్ వీల్స్, డ్యూయల్-పర్పస్ టైర్లను కలిగి ఉంది. ఆఫ్-రోడ్‌తోపాటు పట్టణ భూభాగాలకు అనుకూలంగా ఉంటుంది. స్విచబుల్ డ్యూయల్-ఛానల్ ఏబీఎస్, నాలుగు ట్రాక్షన్ కంట్రోల్ మోడ్లు, ఆరు లెవల్స్ రీజనరేటివ్ బ్రేకింగ్ వంటి అధునాతన ఫీచర్లు ఇందులో ఉన్నాయి.

# గిఫ్ట్ సిటీ ఫండ్స్‌లో ప్రవాసుల పెట్టుబడులు @ 7 బిలియన్ డాలర్లు

గిఫ్ట్ సిటీలోని ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్‌లో ప్రవాస భారతీయులు దాదాపు 7 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టినట్లు ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ చైర్మన్ కె రాజారామన్ తెలిపారు. అలాగే ఇతరత్రా బ్యాంకింగ్ సాధనాల్లో దాదాపు 5,000 మంది ఎన్నారైలు ఒకటిన్నర బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసినట్లు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నల్ ఆడిటర్స్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన చెప్పారు.




గిఫ్ట్ సిటీలోని 30 బ్యాంకుల నిర్వహణలోని ఆస్తుల పరిమాణం (ఏయూఎం) 78 బిలియన్ డాలర్ల స్థాయిని దాటినట్లు వివరించారు. ఇందులో సుమారు 50 బిలియన్ డాలర్ల మొత్తాన్ని దేశీ కార్పొరేట్లు రుణాలుగా తీసుకున్నట్లు, ఇటీవలే ఒక బడా భారతీయ కార్పొరేట్ దిగ్గజం 3 బిలియన్ డాలర్ల రుణం కోసం దరఖాస్తు చేసుకున్నట్లు రాజారామన్ చెప్పారు.

ఐపీవోకి ప్రణవ్ కన్‌స్ట్రక్షన్స్ దరఖాస్తు

న్యూఢిల్లీ: రియల్ ఎస్టేట్ సంస్థ 'ప్రణవ్ కన్‌స్ట్రక్షన్స్' ఐపీవోకు వచ్చేందుకు సెబీ వద్ద ముసాయిదా పత్రాలను దాఖలు చేసింది. రూ.392 కోట్ల విలువ చేసే తాజా ఈక్విటీ షేర్లను ఐపీవోలో భాగంగా కంపెనీ విక్రయించనుంది. అలాగే, ప్రమోటర్‌తోపాటు ఇన్వెస్టర్ షేర్‌హోల్డర్ 28.57 లక్షల షేర్లను ఓఎఫ్ఎస్ రూపంలో విక్రయించనున్నారు. ఐపీవో ద్వారా మొత్తం రూ.78 కోట్లను సమీకరించాలన్నది కంపెనీ ప్రణాళిక.

తాజా ఈక్విటీ షేర్ల జారీ రూపంలో సమకూరే రూ.224 కోట్లను ప్రభుత్వ, చట్టపరమైన అనుమతులు, అదనపు ఫ్లోర్ స్పేస్ కొనుగోలుకు తదితర అవసరాలకు వినియోగించనుంది. రూ.74 కోట్లను రుణ చెల్లింపులకు ఉపయోగించనుంది. ఈ సంస్థ ప్రధానంగా ముంబై, పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు నిర్వహిస్తుంటుంది.

అదానీ విల్మర్ చేతికి 'టాప్స్'

న్యూఢిల్లీ: టాప్స్ బ్రాండుతో పచ్చళ్లు, సాస్‌లు తయారు చేసి విక్రయిస్తున్న జీడీ ఫుడ్స్‌ను కొనుగోలు చేసినట్లు ఎఫ్ఎంసీజీ దిగ్గజం అదానీ విల్మర్ తాజాగా పేర్కొంది. ఇందుకు జీడీ ఫుడ్స్ మ్యాన్యుఫాక్చరింగ్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్‌తో తప్పనిసరి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. దీనిలో భాగంగా తొలుత 80 శాతం వాటా కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించింది. తదుపరి మూడేళ్లలో మిగిలిన 20 శాతం వాటాను చేజిక్కించుకోనుంది.

ఐపీఏ గూటికి క్వాలిటీ యానిమల్ ఫీడ్స్

ఇండియన్ పౌల్ట్రీ అలయెన్స్(ఐపీఏ) తాజాగా క్వాలిటీ యానిమల్ ఫీడ్స్‌ను కొనుగోలు చేసింది. ఇందుకు రూ. 300 కోట్లు వెచ్చించినట్లు అల్లన గ్రూప్ అనుబంధ సంస్థ ఐపీఏ వెల్లడించింది. తాజా కొనుగోలు ద్వారా దేశీ పౌల్ట్రీ పరిశ్రమలో పటిష్టపడనున్నట్లు ఐపీఏ ఒక ప్రకటనలో పేర్కొంది. కంపెనీ ఫ్రోజెన్ హలాల్ మీట్, తృణధాన్యాలతోపాటు ఫ్రూట్ పల్ప్‌లు, కాఫీ, పెట్ ఫుడ్ తదితర కన్స్యూమర్ ప్రొడక్టుల తయారీ, ఎగుమతులను చేపడుతోంది.

## మీరూ పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగుతున్నారా?





హెల్త్ న్యూస్,04 మార్చి (క్రాంతిన్యూస్ ): సీజన్‌ను బట్టి వివిధ రకాల పండ్లు మార్కెట్‌లో ప్రత్యక్షం అవుతాయి. ఖాళీ కడుపుతో నీరు తాగాలి.. కడుపు నిండుగా పండ్లు తినాలని పెద్దలు చెబుతుంటారు. వైద్యుల నుంచి నిపుణుల వరకు అందరూ చెప్పేది.. ప్రతిరోజూ కనీసం ఒక సీజనల్ పండు తినాలని చెబుతారు. విటమిన్లు ఎ, బి, సి, ఇ, కాల్షియం, ఇనుము నుంచి పొటాషియం వరకు పండ్లు శరీరానికి అవసరమైన అనేక పోషకాలను అందిస్తాయి. అందుకే పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో వివిధ రకాల పండ్లను చేర్చుకోవాలని చెబుతుంటారు. దాదాపు అన్ని పండ్లు వాటి స్వంత ప్రయోజనాలను కలిగి ఉంటాయి. అవి అందించే పోషకాలు శరీరానికి చాలా కీలకం. అయితే చాలా మంది పండ్లు తిన్న తర్వాత నీళ్లు తాగుతుంటారు. ఈ పద్ధతి ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదని నిపుణులు అంటున్నారు. దీనివల్ల శరీరానికి వివిధ రకాల సమస్యలు వస్తాయట. పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగడం వల్ల ఎలాంటి హాని జరుగుతుందో ఇక్కడ తెలుసుకుందాం..

**జీర్ణ సమస్యలు**

పండ్లు తిన్న వెంటనే నీరు తాగితే జీర్ణ ప్రక్రియ మందగిస్తుంది. అజీర్ణం, ఆమ్లత్వం, అపానవాయువు వంటి సమస్యలు కనిపించడం ప్రారంభిస్తాయి. ఫలితంగా శరీరం పండ్ల పోషకాలను సరిగ్గా గ్రహించలేకపోతుంది. పూర్తి ప్రయోజనాలను కూడా పొందదు. ముఖ్యంగా పుల్లని పండ్లు తిన్న తర్వాత నీరు తాగడం వల్ల జీర్ణక్రియకు అంతరాయం కలుగుతుంది.

**pH స్థాయిలలో మార్పులు**

పండ్లు తిన్న వెంటనే నీరు త్రాగడం వల్ల శరీరంలో నీటి పరిమాణం పెరుగుతుంది. ఇది శరీర pH స్థాయిలో క్షీణతకు కారణమవుతుంది. కొన్ని పండ్లలో చాలా నీరు ఉంటుంది. పండ్లు తిన్న వెంటనే నీరు తాగడం వల్ల అదనపు నీరు వాంతికి కారణమవుతుంది.


**రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయ్**

పండ్లు తిన్న వెంటనే నీరు త్రాగడం వల్ల జీర్ణక్రియ ప్రక్రియ నెమ్మదిస్తుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. ఇది మధుమేహానికి దారితీస్తుంది. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు పండ్లు తిన్న వెంటనే నీరు త్రాగకూడదని గుర్తుంచుకోవాలి.

**జలుబు, దగ్గు సమస్యలు**

పండ్లు తిన్న వెంటనే నీరు త్రాగడం వల్ల శరీరంలో కఫం పెరుగుతుంది. ఇది దగ్గు, జలుబు, గొంతు నొప్పికి దారితీస్తుంది. పండ్లు తిన్న తర్వాత నీళ్లు తాగడం వల్ల దగ్గు వస్తుందని పెద్దలు చెప్పడం మీరు చాలాసార్లు వినే ఉంటారు. భోజనానికి అరగంట ముందు లేదా తర్వాత పండ్లు తినాలి.

## హైబీపీ కాదు.. లోబీపీ కూడా కొంపముంచుతుంది..



హెల్త్ న్యూస్,04 మార్చి (క్రాంతిన్యూస్ ):మీరు ఆరోగ్యంగా ఉండాలనుకుంటే మీ రక్తపోటును సాధారణంగా ఉంచుకోవడం ముఖ్యం.. అది పెరిగినా లేదా తగ్గినా అనేక తీవ్రమైన వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. సాధారణంగా మనం అధిక రక్తపోటు (హైబీపీ) గురించి మాట్లాడుకుంటాము.. దీనినే హైపర్ టెన్షన్‌గా పేర్కొంటారు.. అయితే.. చాలా మంది తక్కువ రక్తపోటుతో కూడా బాధపడుతుంటారు. సాధారణ రక్తపోటు 120/80 చుట్టూ ఉంటుంది.. కానీ అది 90/60 కి పడిపోతే హైపోటెన్షన్ సమస్య తలెత్తుతుంది.. ఇది ఆందోళన కలిగించే విషయం. అటువంటి పరిస్థితులలో, మీ గుండె, మెదడు, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు ప్రతికూలంగా ప్రభావితమవుతాయి. ఒక్కోసారి వైద్య అత్యవసర పరిస్థితి కూడా తలెత్తే అవకాశం ఉంది.. అయితే.. కొన్ని ఆహార పదార్థాల వినియోగం వల్ల రక్తపోటు పెరుగుతుందని.. బ్లడ్ ప్రెజర్ ను సాధారణ స్థాయికి తీసుకువచ్చేందుకు సహాయపడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. బీపీ తక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి ఆహార పదార్థాలు తినాలో తెలుసుకోండి..

మీ బీపీ తక్కువగా ఉన్నప్పుడు ఇవి తినండి..

కాఫీ: మీరు ఎక్కువసేపు తిననప్పుడు.. రక్తపోటు తగ్గుతుంది. అటువంటి పరిస్థితిలో, మీరు వెంటనే కాఫీ తాగాలి.. ఎందుకంటే అందులో ఉండే కెఫిన్ బిపిని పెంచుతుంది.. వెంటనే దానిని సాధారణీకరిస్తుంది.. అంతేకాకుండా తక్షణ ఉపశమనం ఇస్తుంది.

ఉప్పు: తక్కువ రక్తపోటుతో బాధపడేవారు ఖచ్చితంగా ఉప్పు తినాలి. మీరు దీన్ని నిమ్మకాయ నీటితో లేదా ఏదైనా ఆహార పదార్థాలతో కలిపి తీసుకోవచ్చు.. ఇది మీ శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది.

బాదం: బాదం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మనందరికీ తెలుసు.. కానీ అది తక్కువ రక్తపోటును నియంత్రించగలదని మీకు తెలుసా..? దీని కోసం, రాత్రిపూట కొన్ని బాదంపప్పులను నీటిలో మరిగించి, చల్లబరిచి, మెత్తగా చేసి తినండి.. ఆ నీటిని కూడా తాగొచ్చు.. ఇలా చేయడం వల్ల బిపిని సాధారణీకరిస్తుంది.

నీరు: మీ శరీరంలో నీరు తక్కువగా ఉంటే.. అది రక్తపోటును తగ్గిస్తుంది. సాధారణంగా ఆరోగ్య నిపుణులు రోజుకు కనీసం 2-3 లీటర్ల నీరు త్రాగాలని సిఫార్సు చేస్తారు. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడానికి, మీరు కొబ్బరి లేదా నిమ్మకాయ నీరు త్రాగాలి..

## ఏంటి ..?నేలపై కూర్చొని తింటే బరువు తగ్గుతారా..?

హెల్త్ న్యూస్,04 మార్చి (క్రాంతిన్యూస్ ): ఈ మధ్య కాలంలో నేల మీద కూర్చొని భోజనం చేసేవారు చాలా తక్కువమందే ఉన్నారు. ఎందుకంటే ప్రస్తుతం ప్రతి ఇంట్లోనూ డైనింగ్ టేబుల్ ఓ భాగమైపోయింది. ఒకవేళ అది లేకపోయినా.. కొందరు కుర్చీలపైన కూర్చుంటున్నారు. ఇంకా కొందరికి నేల మీద కూర్చొని తినడానికి అసౌకర్యంగా ఉంటుంది. కానీ వీటి కంటే నేలపై కూర్చొని తినడమే ఆరోగ్యకరమని అంటున్నారు నిపుణులు. కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చోవడం వల్ల ఆరోగ్యపరంగా అనేక ప్రయోజనాలు చేకూరతాయని వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**కండరాలు దృఢంగా!**





కొందరికి నేల మీద కూర్చొని తినడం చాలా సౌకర్యంగా ఉంటుంది. ఇలా కూర్చోవడం వల్ల పొట్ట చుట్టూ ఉండే కండరాల్లో నొప్పి ఉంటే తొలగిపోతుందని నిపుణులు అంటున్నారు. ఇలా రోజూ కింద కూర్చొని తినడం అలవాటు చేసుకుంటే కండరాల్లో కదలిక పెరిగి అవి ఫ్లెక్సిబుల్‌గా, దృఢంగా మారతాయని చెబుతున్నారు. అలాగే ఈ భంగిమ వివిధ రకాల శారీరక నొప్పుల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుందని వివరిస్తున్నారు. 2020లో **European Journal of Gastroenterology & Hepatology**లో ప్రచురితమైన **The effects of floor sitting on abdominal muscle activity and digestive function** అనే అధ్యయనంలో తేలింది.

**జీర్ణక్రియ సాఫీగా**

నేలపై కూర్చొని కింద ప్లేట్ పెట్టుకుని తినడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రక్రియలో భోజనం నోట్లో పెట్టుకోవడానికి ముందుకు వంగడం, తిరిగి వెనక్కి రావడం ఇలా వెంటవెంటనే చేసే భంగిమల వల్ల ఆహారం జీర్ణం కావడానికి అవసరమైన ఆమ్లాలు శరీరంలో ఉత్పత్తవుతాయని వివరిస్తున్నారు. ఫలితంగా జీర్ణ సంబంధిత సమస్యలు రాకుండా జాగ్రత్తపడచ్చని.. అలాగే శరీరానికి కావాల్సిన శక్తి కూడా అందుతుందని తెలిపారు.

**బరువు తగ్గచ్చు**

ఇంకా నేలమీద కూర్చొని భోజనం చేయడం వల్ల బరువు కూడా తగ్గచచ్చని నిపుణులు అంటున్నారు. సాధారణంగా మనకు సరిపోయేంత తిన్నామా? లేదా? అనే విషయం తెలియడానికి పొట్ట నుంచి మెదడుకు సిగ్నల్స్ అందించే నాడి ఒకటి ఉంటుందని చెబుతున్నారు. ఇది డైనింగ్ టేబుల్‌పై తినడం కంటే కింద కూర్చొని తినడం వల్ల ఈ నాడి మరింత సమర్థంగా పనిచేస్తుందని తెలిపారు. కాబట్టి మనకు సరిపోయేంత ఆహారం మాత్రమే తీసుకుంటామని వెల్లడిస్తున్నారు. ఫలితంగా బరువును అదుపులో ఉంచుకోవచ్చని వివరిస్తున్నారు.

**బంధాలు పటిష్టం**

వీటితో పాటు ఒకసారి మీ కుటుంబ సభ్యులందరితో కలిసి హాయిగా కింద కూర్చొని తినాలని సూచిస్తున్నారు. ఇది మనసుకు ఎంత ప్రశాంతంగా ఉంటుందో మీకే అర్థమవుతుందని అంటున్నారు. ఇది పరోక్షంగా అనుబంధాల్నీ పెంచుతుందని వెల్లడిస్తున్నారు. అయితే నడుము నొప్పి, కీళ్ల నొప్పులు ఉన్న వారు మాత్రం వైద్యుల సలహా, తమ సౌకర్యం మేరకు ఎక్కడ కంఫర్ట్‌గా ఉంటే అక్కడ కూర్చొని తినడం మేలని నిపుణులు సూచిస్తున్నారు.

## వేసవిలో చెరుకురసం ఎందుకు తాగాలో తెలుసా?



హెల్త్ న్యూస్,04 మార్చి (క్రాంతిన్యూస్ ): వేసవి వచ్చేసింది. ఈ కాలంలో శరీరంలోని నీరు అధికంగా వెళ్లిపోతుంది. దీనితో డీహైడ్రేషన్ కి గురవుతారు. అందువల్ల శరీరాన్ని నీటితో భర్తీ చేస్తుండాలి. దీనికి చెరుకురసం అద్భుతమైనది. దీనిలో వుండే గ్లూకోజ్‌ను శరీరం వేగంగా గ్రహించి వెంటనే ఉపయోగించుకుటుంది. కనుక తక్షణ ఉత్తేజాన్నిస్తుంది.చెరకు రసంలో విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్ అధికంగా ఉంటాయి.కామెర్లు, దంత సమస్యలు, మూత్ర సంబంధిత బాధితులకు చెరకు రసం చక్కని ఔషధంగా పనిచేస్తుంది.కిడ్నీలో రాళ్లు కరగడానికి, రాళ్లు విచ్ఛిన్నమై మూత్రంలో వెళ్లిపోవడానికి చెరకు రసం వినియోగం దోహదం చేస్తుంది. చెరకు రసంలో రోగనిరోధక శక్తిని పెంచే విటమిన్ సి, మెగ్నీషియం, ఇనుము, పొటాషియం, పాస్ఫరస్‌లు సమృద్ధిగా ఉంటాయి.ఆల్కలైన్ స్వభావం కలిగిన చెరకురసం ప్రోస్టేట్, కోలన్, ఊపిరితిత్తుల, రొమ్ము క్యాన్సర్, క్యాన్సర్ కారకాలను నిరోధిస్తుంది.వేసవి కాలంలో చెరకు రసం తాగడం వల్ల శరీరపు వేడిని తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తుంది.క్యాలరీలు తక్కువ.. పోషకాలు ఎక్కువ గనుక ఊబకాయులూ తీసుకోవచ్చు.ఆకట్టుకునే రుచితో పాటు, అందుబాటు ధరలో ఉంటుంది గనుక అందరూ వాడొచ్చు.చెరకు రసంలో నిమ్మ, అల్లం రసంగానీ, కొబ్బరి నీరుగానీ కలుపుకొని తాగితే మరింత మంచి ఫలితాలు కనిపిస్తాయి.

## భారత్ చేతిలో ఓటమి.. స్టీవ్ స్మిత్ సంచలన నిర్ణయం



స్పోర్ట్స్ న్యూస్,05 మార్చి (క్రాంతిన్యూస్ ): ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ స్టీవ్ స్మిత్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డే క్రికెట్‌కు స్మిత్ రిటైర్మెంట్ ప్రకటించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 సెమీఫైనల్లో భారత్ చేతిలో ఓటమి అనంతరం స్మిత్ తన నిర్ణయాన్ని వెల్లడించాడు. మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో ఆసీస్ పరాజయం పాలైంది. ఈ మెగా టోర్నీలో ఆస్ట్రేలియా తాత్కాలిక కెప్టెన్‌గా స్మిత్ వ్యవహరించిన సంగతి తెలిసిందే. టెస్టు క్రికెట్‌కు ప్రాధాన్యత ఇ?చ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్మిత్ తెలిపాడు.

“వన్డేల్లో నా ప్రయాణాన్ని ముగించాలని నిర్ణయించుకున్నాను. నా ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలు ఉన్నాయి. రెండు ప్రపంచకప్‌లు గెలిచిన జట్టులో భాగంగా ఉండడం నాకు ఎల్లప్పుడూ ప్రత్యేకమే. ఎంతోమంది సహచరలతో కలిసి నా క్రికెట్ జర్నీని కొనసాగించాను. 2027 వన్డే ప్రపంచకప్‌కు యువ ఆటగాళ్లను సిద్ధం చేసేందుకు ఇదే సరైన సమయమని భావిస్తున్నాను. అందుకే వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలికేందుకు సిద్ధమయ్యాను. ముఖ్యంగా అ?త్యున్నతస్థాయిలో క్రికెట్ ఆస్ట్రేలియాకు ప్రాతినిథ్యం వహించడం ఎల్లప్పుడూ నాకు గర్వకారణమే. ఎల్లో జెర్సీ ధరిస్తే కలిగే ఆ అనుభూతిని వర్ణించలేం. నా ఈ ప్రయాణంలో సపోర్ట్‌గా నిలిచిన క్రికెట్ ఆస్ట్రేలియాకు, సహచరులు, అభిమానులకు ధన్యవాదాలు.

ఇకపై టెస్టు క్రికెట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్నాను. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్, వెస్టిండీస్, ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌ల కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నాను అంటూ స్మిత్ ఓ ప్రకటనలో పేర్కొన్నాడు. కాగా 2015, 2023 వన్డే ప్రపంచకప్ గెలిచిన ఆసీస్ జట్టులో స్మిత్ సభ్యునిగా ఉన్నాడు.

## టేబుల్ టెన్నిస్ ప్లేయర్ శరత్ కమల్ సంచలన నిర్ణయం



స్పోర్ట్స్ న్యూస్,05 మార్చి (క్రాంతిన్యూస్ ): బుల్ టెన్నిస్ ఆటగాడు ఏ శరత్ కమల్ .. తన అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలకనున్నారు. చెన్నైలో ఈ నెల చివరలో జరగనున్న వరల్డ్ టేబుల్ టెన్నిస్ టోర్నీనే చివరిదని ప్రకటించాడు. ప్రొఫెషనల్ అథ్లెట్‌గా చివరి టోర్నమెంట్ ఆడనున్నట్లు శరత్ కమల్ తెలిపాడు. సుమారు రెండు దశాబ్ధాల పాటు టేబుల్ టెన్నిస్ క్రీడలో.. టాప్ ఇండియన్ ప్లేయర్‌గా శరత్ కమల్ తన ప్రస్థానాన్ని కొనసాగించాడు. చెన్నైలో మార్చి 25 నుంచి 30వ తేదీ వరకు వరల్డ్ టేబుల్ టెన్నిస్ టోర్నీ జరగనున్నది. నా తొలి అంతర్జాతీయ టోర్నీని చెన్నైలోనే ఆడానని, ఇక నా చివరి అంతర్జాతీయ టోర్నీని కూడా చెన్నైలో ఆడనున్నట్లు శరత్ కమల్ చెప్పాడు. ఇదే తన చివరి ప్రొఫెషనల్ టోర్నీ అని 42 ఏళ్ల టీటీ ప్లేయర్ స్పష్టం చేశాడు. కామన్‌వెల్త్ క్రీడల్లో శరత్ కమల్ ఆరు బంగారు పతకాలు గెలిచాడు. ఇక ఏషియన్ గేమ్స్‌లో రెండు సార్లు కాంస్య పతకాలు సొంతం చేసుకున్నాడు. గత ఏడాది పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లోనూ శరత్ కమల్ పాల్గొన్నాడు. అతను అయిదు సార్లు ఒలింపిక్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

కామన్‌వెల్త్ గేమ్స్, ఏషియన్ గేమ్స్‌లో సాధించిన పతకాలు తన వద్ద ఉన్నాయని, కానీ ఒలింపిక్ మెడల్ లేదన్నాడు. టేబుల్ టెన్నిస్ కెరీర్‌ను ఎంచుకున్న యువత రాబోయే కాలంలో ఒలింపిక్ మెడల్ గెలువాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వరల్డ్ ర్యాంకింగ్స్‌లో శరత్ కమల్ 42వ స్థానంలో ఉన్నాడు. ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ప్రకారం భారత్‌లో హయ్యెస్ట్ ర్యాంక్ ప్లేయర్ శరత్ కమలే.

## ఫైనల్లో భారత్ తో తలపడనున్న న్యూజిలాండ్

- సెంచరీలతో అదరగొట్టిన రచిన్ రవీంద్ర,కేన్ విలియంసన్
- 362/6 భారీ స్కోరును నమోదు చేసిన న్యూజిలాండ్
- లక్ష్య ఛేదనలో విఫలమైన సౌతాఫ్రికా
- సెంచరీతో ఆకట్టుకున్న డేవిడ్ మిల్లర్

స్పోర్ట్స్ న్యూస్, 05 మార్చి (క్రాంతిన్యూస్ ): : ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లోకి న్యూజిలాండ్ ప్రవేశించింది. ఈ నెల 9న భారత్‌తో ఫైనల్‌లో తలపడనున్నది. లాహోర్ గడాఫీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై న్యూజిలాండ్ 50 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. కివీస్ నిర్దేశించిన 363 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా ఏమాత్రం ఆకట్టుకోలేకపోయింది. నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 312 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో కేవలం డేవిడ్ మిల్లర్ మాత్రమే సెంచరీతో ఆకట్టుకున్నాడు.



లాహోర్ స్టేడియంలో జరిగిన రెండో సెమీఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 50 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 362 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర (108), కేన్ విలియమ్సన్ (102) రాణించారు. అలాగే, డారిల్ మిచేల్ (49), గ్లెన్ ఫిలిప్స్ (49) ధాటిగా బ్యాటింగ్ చేయడంతో న్యూజిలాండ్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడీకి మూడు, కగిసో రబడా రెండు వికెట్లు, వియాన్ ముల్డర్‌కు ఓ వికెట్ దక్కింది.



భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా మొదట ఇన్నింగ్స్‌ను స్లోగా ప్రారంభించింది. తర్వాత రియాన్ రికిల్టన్ కివీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 12 బంతుల్లో నాలుగు ఫోర్ల సహాయంతో 17 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత రాస్సీ వాన్ డెర్ డస్సెన్‌తో కలిసి కెప్టెన్ టెంబా బావుమా ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. బావుమా 71 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 56 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. రెండో వికెట్‌కు ఇద్దరు 105 పరుగులు జోడించారు. మరో వైపు డస్సెన్ 66 బంతుల్లో నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్ల సహాయంతో 69 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత మార్కరమ్ (36) పర్వాలేదనిపించినా.. క్లాసెన్ (3) తక్కువ స్కోర్‌కే అవుట్ అయ్యాడు. ఓ వైపు కివీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తూ.. దక్షిణాఫ్రికా బ్యాటర్లకు హిట్టింగ్‌కు ఛాన్స్ ఇవ్వలేదు.

ఓ వైపు వికెట్లు టపాటపా పడడంతో ఓటమి దిశగా కదిలింది. ముల్డర్ (8), కేశవ్ మహరాజ్ (1), రబాడా (16) పరుగులకే వెనుదిరిగారు. చివరలో డేవిడ్ మిల్లర్ సెంచరీతో చివరి వరకు ఒంటరి పోరాటం చేశాడు. కేవలం 67 బంతుల్లో పది ఫోర్లు, నాలుగు సిక్సర్ల సహాయంతో సెంచరీ నమోదు చేశాడు. డేవిడ్ మిల్లర్ రాణించడంతో దక్షిణాఫ్రికా కనీసం 300 స్కోర్ చేయగలిగింది. న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్‌కు మూడు, గ్లెన్ ఫిలిప్‌కు రెండు, మాట్ హెన్రికి రెండు, బ్రాస్‌వెల్, రచిన్ రవీంద్రాకు తలో వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో బ్యాట్‌తో పాటు బంతితో రాణించిన రచిన్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# సీఎం స్థాయికి ఎదిగిన ఓ సాధారణ మహిళ



మూవీ న్యూస్,05 మార్చి (క్రాంతిన్యూస్ ):‘కొందరు నన్ను నిరక్షరాస్యురాలు అన్నారు .. మరికొందరు హంతకురాలు అని కూడా అన్నారు” అంటోంది బాలీవుడ్ కథానాయిక హ్యూమా ఖురేషి. మరి ఆమెను ఆ మాట అన్నది ఎవరు? అలా ఎందుకు అన్నారో తెలియాలంటే ‘మహారాణి 4’ సిరీస్ చూడాల్సిందే. ప్రస్తుతం హ్యూమా ప్రధాన పాత్రలో నటిస్తున్న సిరీస్ ఇది. పొలిటికల్ థ్రిల్లర్ నేపథ్యంలో పునీత్ ప్రకాశ్ తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సిరీస్ టీజర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది సిరీస్ బృందం. “ నేను అధికారానికి దూరంగా ఉన్నాను. అలాగే నా కుటుంబంతో అనుబంధమూ లేదు. ఎందుకంటే బిహార్ రాష్ట్రమే నా నిజమైన కుటుంబం. మరి ఎవరైనా ఆ కుటుంబానికి హాని చేయాలని చూస్తే వారిని వదిలిపెట్టను” అంటూ హ్యూమా సంభాషణలతో సాగుతున్న ఈ టీజర్ సినీ ప్రియులను ఆకట్టుకుంటోంది. ఇందులో తన ప్రజలకు కష్టం వస్తే ఎంతకైనా తెగించే ముఖ్యమంత్రి పాత్రలో కనిపించనుంది హ్యూమా. ఓ సాధారణ మహిళ సీఎంగా ఎలా ఎదిగారు? అనే కథాంశం చుట్టూ తిరుగుతోన్న సిరీస్ ఇది. అధికారంలో ఉన్నప్పుడు ఆమె ఎలాంటి కుట్రలు ఎదుర్కొన్నారు? ఈ వ్యవస్థలో ఆమెకు ఎదురైన సవాళ్లు ఏమిటి?అనే ప్రశ్నలన్నింటికీ సమాధానం తెలియాలంటే ఈ సిరీస్ చూడాల్సిందే. అమిత్ సియాల్, వినీత్ కుమార్, ప్రమోద్ పాఠక్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సిరీస్ త్వరలో ప్రముఖ ఓటీటీ సోనీలివ్ వేదికగా ప్రసారం కానుంది.

# సమంత ప్రాజెక్ట్‌పై క్లారిటీ ఇచ్చిన దర్శకురాలు


మూవీ న్యూస్,05 మార్చి (క్రాంతిన్యూస్ ): స్టార్ హీరోయిన్ సమంతను వెండితెరపై చూడడం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. గత కొన్ని రోజుల నుంచి సోషల్ మీడియాలో సమంత తర్వాత ప్రాజెక్ట్ గురించి రూమర్స్ వినిపిస్తోన్న సంగతి తెలిసిందే. నందిని రెడ్డి దర్శకత్వంలో సామ్ నటించనున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలపై నందినిరెడ్డి స్పందించారు. వాటిని ఖండించారు.నందిని రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సమంత పోస్ట్ పెట్టారు. మీతో ఎక్కువ సమయం గడపాలని కోరుకుంటున్నా అని పేర్కొన్నారు. దీంతో వీళ్లిద్దరి ప్రాజెక్ట్ త్వరలోనే పట్టాలెక్కనుందని రూమర్స్ వినిపించాయి. రొమాంటిక్ డ్రామాగా రీమేక్ చిత్రం



రూపొందిస్తున్నారని వాటి సారాంశం. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నందిని రెడ్డి వీటిపై స్పందించారు. “నా తర్వాత సినిమా రీమేక్ కాదు. ఒరిజినల్ స్క్రిప్ట్‌తో తెరకెక్కుతుంది. సమంతతో ప్రాజెక్ట్ వార్తలన్నీ రూమర్సే. ఒకవేళ ఆమెతో సినిమా తీస్తే మేమే దాన్ని ఆనందంగా.. గర్వంగా ప్రకటిస్తాం. ఈ రూమర్‌కు నేను ఐదుకు ఒక్క మార్కు ఇస్తాను. దయచేసి ఈసారి కొంచెం మంచి వాటిని సృష్టించండి” అని సరదాగా చెప్పారు. .

# తాతామనవళ్ల జాతర

మూవీ న్యూస్,05 మార్చి (క్రాంతిన్యూస్ ): సరైన మాస్ క్యారెక్టర్ పడిందంటే చెలరేగిపోవడం రవితేజకు పరిపాటే. రెండేళ్ల క్రితం ‘ధమాకా’తో బాక్సాఫీస్ దగ్గర ఆయన చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఆ సినిమాతో వందకోట్ల విజయాన్ని అందుకున్నారాయన. ప్రస్తుతం అదే తరహాలో ఆయన చేస్తున్న సినిమా ‘మాస్ జాతర’. రచయిత భాను భోగవరపు దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సితార ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రం మే 9న విడుదల కానున్నట్టు సమాచారం. ఇదిలావుంటే.. రవితేజ, డా.రాజేంద్రప్రసాద్ ఇందులో తాతామనవళు ్లగా నటిస్తున్నారని తెలిసింది. వారి కాంబినేషన్ సీన్స్ సినిమాకు హైలైట్‌గా నిలుస్తాయని, థియేటర్లన్నీ నవ్వులతో మారుమోగిపోతాయని చిత్రబృందం చెబుతున్నది. మరో విషయం ఏంటంటే.. ఈ సినిమాలో రవితేజ మెమరబుల్ బ్లాక్‌బస్టర్ ‘ఇడియట్’లోని ‘చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే..’ పాటని రీమిక్స్ చేస్తున్నారట. రవితేజ, శ్రీలీలపై ఈ పాట ఉంటుందట. మరి ప్రయత్నంలో అటు మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో, ఇటు డైరెక్టర్ భాను భోగవరపు ఏ మాత్రం సక్సెస్ అవుతారో చూడాలి.



# ఐదుగురు నాయికలతో



మూవీ న్యూస్,05 మార్చి (క్రాంతిన్యూస్ ):హీరో అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో ఓ భారీ బడ్జెట్ పీరియాడికల్ మూవీ రూపొందనుందనే టాక్ వినిపిస్తున్న సంగతి తెలిసిందే. సన్ పిక్చర్స్ ఈ సినిమాను నిర్మించనుందని, ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తారనీ ప్రచారం జరుగుతోంది. కాగా, ఈ చిత్రంలో ఐదుగురు హీరోయిన్స్ ఉంటారని, ఇందులో ముగ్గురు విదేశీ నాయికలు ఉంటారని భోగట్టా.


అయితే మెయిన్ హీరోయిన్ మాత్రం జాన్వీ కపూర్ అని సమాచారం. మరి... వార్తల్లో ఉన్నట్లు అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్ మూవీలో ఐదుగురు నాయికలు ఉంటారా? అనే ప్రశ్నకు క్లారిటీ రావాలంటే కొన్నాళ్లు వేచి చూడక తప్పదు.

# గ్రామదేవత కథగా ఎల్లమ్మ ?



మూవీ న్యూస్,05 మార్చి (క్రాంతిన్యూస్ ):‘బలగం’తో తెలంగాణ మూలాలను, సంస్కృతిని స్పృశించాడు దర్శకుడు వేణు యెల్దండి. కొందరు ఆ సినిమాను కల్ట్ క్లాసిక్ అంటే.. ఇంకొందరు అనుకోకుండా జరిగిన అద్భుతంగా అభివర్ణించారు. అంతటి విజయం తర్వాత దర్శకునిగా అతనిపై భారం మరింత పెరగడం కామన్. ఈ నేపథ్యంలో ఆయన ‘ఎల్లమ్మ’ కథ రాశాడు. దిల్‌రాజే ఈ సినిమాను కూడా నిర్మించేందుకు ముందుకొచ్చారు. నితిన్ హీరోగా ఖరారయ్యాడు. అసలు ఏంటి ఈ ‘ఎల్లమ్మ’? అనే విషయానికొస్తే.. ఇదో గ్రామదేవత చుట్టూ తిరిగే కథ అని తెలుస్తున్నది. పైగా ఆ దేవతకూ ఇందులోని కథానాయిక పాత్రకూ బలమైన బంధం ఉంటుందట. పైగా కథానాయిక పాత్ర అత్యంత శక్తిమంతంగా ఉండటమే కాక, ఆ పాత్ర చుట్టూ బలమైన భావోద్వేగాలు కూడా అల్లుకొని ఉంటాయని సమాచారం. అందుకే ఆ పాత్ర కోసం సాయిపల్లవిని తీసుకోవాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారట దర్శకనిర్మాతలు. త్వరలోనే ‘ఎల్లమ్మ’ కథను సాయిపల్లవి వినబోతున్నదని వినికిడి. తను ఓకే చెప్పిందంటే.. సినిమా సగం విజయం సాధించినట్టేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. సాయిమాధవ్ బుర్రా ఈ సినిమాకు మాటలు రాయనున్నారట.

# విజయ్ దేవరకొండ కొత్త సినిమా టైటిల్‌ని లీక్ చేసిన దిల్ రాజు!



మూవీ న్యూస్,05 మార్చి (క్రాంతిన్యూస్ ):దిల్ రాజు నిర్మాణ సంస్థలో విజయ్ దేవరకొండ హీరోగా నటించిన చిత్రం ‘ఫ్యామిలీ స్టార్’. భారీ అంచనాల మధ్య రిలీజైన ఈ చిత్రం.. బాక్సాఫీస్ వద్ద దారుణంగా బోల్తా పడింది. సినిమా బాగుందని టాక్ వచ్చినా సరే.. కలెక్షన్స్ మాత్రం రాలేదు. కనీసం ఒపెన్సింగ్స్ రాబట్టలేకపోయింది. ఆ నష్టాన్ని పూడ్చుడానికి దిల్ రాజు బ్యానర్‌లోనే మరో సినిమా చేస్తున్నాడు విజయ్. ‘రాజావారు రాణివారు’ఫేం రవికిరణ్ కోలా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు.

ఈ సినిమా పనులు సైలెంట్‌గా ప్రారంభం అయ్యాయి. యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కబోతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సినిమా టైటిల్‌పై సోషల్ మీడియాలో రకరకాల పుకార్లు వినిపించాయి. కానీ వాస్తవం ఏంటంటే.. ఈ సినిమా టైటిల్‌ని మేకర్స్ ఇంతవరకు అధికారికంగా ప్రకటించలేదు. త్వరలోనే ఓ ఈవెంట్ పెట్టి టైటిల్ అనౌన్స్ చేద్దాం అనుకున్నారట. కానీ ఈ లోపే దిల్ రాజు సినిమా టైటిల్‌ని ప్రకటించి మేకర్స్‌కి షాకిచ్చాడు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమా రీరిలీజ్ సందర్భంగా బుధవారం నిర్మాత దిల్ రాజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తన తదుపరి సినిమాల అప్‌డేట్స్ గురించి చెబుతూ ఆ వరుసలోనే విజయ్ దేవరకొండ చిత్రానికి ‘రౌడీ జనార్ధన్’ అనే టైటిల్‌ను నిర్ణయించినట్లుగా ప్రకటించారు. అయితే ఈ టైటిల్‌ని ఇంతవరకు ప్రకటించలేదనే విషయం దిల్ రాజు మర్చిపోయారు. మీడియా ప్రతినిధి ఆ విషయాన్ని గుర్తు చేయడంతో దిల్ రాజుతో పాటు మిగతావాళ్లు కూడా ఘొల్లున నవ్వేశారు. ఈ చిత్రంతో పాటు ‘బలగం’ వేణు దర్శకత్వంలో కూడా దిల్‌రాజు ఓ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ చిత్రానికి ‘ఎల్లమ్మ’ అనే టైటిల్‌ని ఖరారు చేవారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com